ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

2వ పేజిలో..

ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు

SATURDAY 01ST NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 211 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 01 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 211 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఓట్లడగానికి వస్తే కర్రుకాల్చి వాతపెట్టండి

- పదేళ్లుగా బిఆర్ఎస్, బిజెపి ఏం చేశాయో నిలదీయండి
- ఎందుకు అభివృద్ధి చేయలేదో గట్టిగా అడగండి
- నవీన్ యాదవ్ గెలిస్తే..అజారుద్దీన్ కూడా మీ వెంట ఉంటాడు
- జూబ్లీహిల్స్ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్ 31 (అక్షరం న్యూస్) జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెహమత్ నగర్‌లోని పీజేఆర్ విగ్రహం వద్ద నుంచి సీఎం రోడ్‌షోలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. రాజకీయల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయి. అవకాశం అందరికీ అన్నిసార్లు

మిగతా 2వ పేజిలో..

## చరిత్ర సృష్టిద్దాం రండి

- పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు
- జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ



గాంధీనగర్ అక్టోబర్ 31 (అక్షరం న్యూస్) చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోడీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్ర్యం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం అని అన్నారు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్‌ను జరుపుకొంటున్నాం. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. విభజన శక్తులకు దూరంగా ఉండాలి. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించింది. నక్సల్స్ ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్స్ చేశాం. నక్సలిజం మూలాలను సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదు. పటేల్, అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయిందని

మిగతా 2వ పేజిలో..

## వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ఎకరాకు 50వేల పరిహారం ఇవ్వాలి
- కల్వల మత్తడిని పరిశీలించిన కవిత

కరీంనగర్, అక్టోబర్ 31 (అక్షరం న్యూస్) తెలంగాణలో భారీ వర్షాలకు పంటనష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ. 10 వేలు కాకుండా.. ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కొట్టుకుపోయిన కల్వల మత్తడిని శుక్రవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. కల్వల మత్తడి కొట్టుకుపోయి 3 ఏళ్ళు అవుతోందని.. దీని రిపేర్ కోసం గత ప్రభుత్వమే రూ. 70 కోట్లు విడుదల చేస్తూ జీవో ఇచ్చిందని, కానీ తర్వాత ప్రభుత్వం మారటంతో పనులు జరగటం లేదన్నారు. ఈ మత్తడిని రిపేర్ చేయించాలని హుజూరాబాద్, మానకొండూరు నియోజకవర్గ ఇద్దరు ఎమ్మెల్యేలను కోరుతున్నట్లు తెలిపారు. 6 వేల ఎకరాలకు

## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్
- సిఎం రేవంత్ , మంత్రులు తదితరుల హాజరు



**హైదరాబాద్, అక్టోబర్31 :** తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియచేశారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు

మిగతా 2వ పేజిలో..

## అధికారుల్లో సమన్వయ లోపం

- వరంగల్ వరదల్లో స్పష్టంగా కనిపించింది
- ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- మొంథా తుఫాన్‌తో 12జిల్లాల్లో ప్రభావం
- పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు
- మృతి చెందిన వారికి 5లక్షల రిహారం
- ఎకరా పంట నష్టానికి 50వేలు చెల్లింపు
- ఇసుకమేటలు తొలగించేందుకు ప్రణాళికలు
- వరంగల్ వరద ప్రాంతాల్లో సిఎం ఏరియల్ సర్వే
- కలెక్టరేట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష




హనుమకొండ,అక్టోబర్ 31 (అక్షరం న్యూస్) 'మొంథా' తుపాను ప్రభావంతో తెలంగాణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలన్నారు. అన్ని నివేదికలు సమీకరించి నిర్ణీత విధానంలో కేంద్రానికి నివేదించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అందించాల్సిన ఆర్థిక సాయంపై గతంలో ఇచ్చిన జీవో ప్రకారం.. తాజా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్లు మునిగిన వారికి రూ.15వేల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎకరా పంట నష్టానికి రూ.10వేలు చొప్పున, ఆవులు, గేదెలు మృత్యువాత పడితే రూ.50వేలు, మేకలు, గొర్రెలకు రూ.5వేలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్ సమ్మయ్య నగర్, పోతన నగర్, రంగంపేటలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించనున్నట్లు ప్రకటించారు. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 15 వేలు అందించనున్నట్లు ప్రకటించారు. పంట నష్టం అంచనా వేయాలని.. పంట నష్టం అంచనాలో ప్రజా ప్రతినిధులను తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశాలు

మిగతా 2వ పేజిలో..

## తెలంగాణలో సోలార్ విద్యుత్‌కు నైవేలీ పెట్టుబడులు

- 10వేల కోట్లతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అంగీకారం
- భూములు కేటాయించి సహకరించాలని ప్రభుత్వానికి సూచన
- డిస్కమ్‌లను నష్టాల ఊబిలోకి నెడుతున్న తెలంగాణ ప్రభుత్వం
- కెసిఆర్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందని కిషన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,** నైవేలీ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ తెలంగాణలో రూ.10,000 కోట్ల పెట్టుబడులతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించి, ఈ పెట్టుబడులకు సహకరించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ సంవత్సరానికి సగటున 9.8 శాతం పెరుగుతోంది. 2030 నాటికి

మిగతా 2వ పేజిలో..

## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

**మొదటిపేజీ తరువాయి...** అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు.కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అదే సంవత్సరం యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్‌ను నియమించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

**రూ.1,031 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల**

**నిధుల విడుదల చేస్తూ డిప్యూటి సీఎం భట్టి ఆదేశం**

హైదరాబాద్,అక్టోబర్31 తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించింది. ఉద్యోగుల బకాయిలతోపాటు పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించిన అక్టోబర్ నెల పెండింగ్ బిల్లులు సుమారు రూ.1,031 కోట్లను విడుదల చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు ఏకకాలంలో నిధులను విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శుక్రవారం ఆర్థిక శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బకాయిలను కాంగ్రెస్ సర్కార్ దశలవారీగా క్లియర్ చేస్తూ వస్తోంది. అందులో భాగంగా అక్టోబర్ నెలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లను విడుదల చేశారు. రూ.10లక్షల లోపు పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేయాలన్న సర్కార్ నిర్ణయంలో భాగంగా పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించి 46,956 బిల్లుల తాలూకు రూ.320 కోట్లను డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు అధికారులు రిలీజ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖకు చెందిన రూ.10లక్షల లోపు విలువగల 3,610 బిల్లుల మొత్తం సుమారు రూ.95కోట్లను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్, గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన 43,364 బిల్లుల మొత్తం రూ.225 కోట్లనూ అధికారులు రిలీజ్ చేశారు.

## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్**

**ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు**

హైదరాబాద్,అక్టోబర్31 తెలంగాణలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమై ఫిబ్రవరి 21వ తేదీ నాటికి పూర్తవుతాయని పేర్కొంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు కేవలం సెకండ్ ఇయర్ విద్యార్థులకు మాత్రమే ప్రాక్టికల్ పరీక్షలు జరిగేవి. ఈసారి వీరితో పాటు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకూ ల్యాబ్ ప్రాక్టికల్స్ నిర్వహించాలని బోర్డు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో జనవరి 21వ తేదీన ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష, జనవరి 23వ తేదీన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, జనవరి 24వ తేదీన ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహించనున్నారు.

## శ్రీశైలం జలాశయానికి వరదపోటు

**గేటు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు**

శ్రీశైలం,అక్టోబర్31(ఎగువ రాష్ట్రాలతో పాటు.. తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ ఏడాది భారీ వర్షాలు కురిశాయి.. ప్రాజెక్టులు, నదులు, చెరువులు, కుంటలు ఇలా కొన్ని ప్రాంతాలను మినహాయిస్తే అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి.. ఇక, పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలతో రైతన్నలు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి.. అయితే, ఏడాదిలో మరోసారి నీటిపారుదల శాఖ అధికారులు శ్రీశైలం జలాయం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు .. శ్రీశైలం జలాశయానికి మరోసారి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.. ఎగువనున్న జూరాల, సుంకేసుల, హాంద్రీ నుండి వరద నీరు రావడంతో శ్రీశైలం జలాశయం నుండి ఈ ఏడాది ఏడోవ సారి రేడియల్ గేట్లు ఎత్తి నీరు విడుదల చేశారు అధికారులు.. శ్రీశైలం జలాశయం ఒక గేటు 10 అడుగుల మేర ఎత్తి.. దిగువకు నీరు విడుదల చేశారు అధికారులు.. ఇక, జలాశయం ఇన్ఎ÷-లో 68,691 క్యూసెక్కులుగా ఉండగా.. ఔట్ ఎ÷-లో 90,293 క్యూసెక్కులుగా ఉంది.. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 884.60 అడుగులుగాఉంది.. పూర్తిస్థాయి నీటి నిలువ 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 213.4011 టీఎంసీలుగా ఉంది.. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది..

# తెలంగాణలో సోలార్ విద్యుత్‌కు నైవేలీ పెట్టుబడులు

**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్రానికి 33,773 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని చెప్పారు. అయితే, రాష్ట్రంలోని డిస్కంలు (విద్యుత్ పంపిణీ సంస్థలు), పవర్ ప్రొడక్షన్ యూనిట్లు తీవ్ర నష్టాల్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టిందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో కొనసాగుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు రూ.30,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కంపెనీకి రూ.42,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్లే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగరేణి కార్మికులకు న్యాయం చేయాలంటే ప్రభుత్వం వెంటనే చెల్లింపులు ప్రారంభించాలని కోరారు. రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆమన మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుతం రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 500 గిగావాట్ల ఉత్పత్తిలో 74 శాతం థర్మల్ పవర్ స్టేషన్ల ద్వారా ఉత్పత్తి అవుతోందని చెప్పారు. ప్రస్తుతం విద్యుత్ కేంద్రాల వద్ద 22 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులు తమ పొలాల్లోనే సోలార్ పంప్ సెట్లతో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే, గృహ అవసరాల కోసం లక్షలాది కుటుంబాలు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్ కు అనుసంధానం చేసుకుని, విక్రయించుకునే వీలు కలుగుతుందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో కనీస మద్దతు ధరను భారీగా పెంచామని, యూరియా వంటి ఎరువుల ధరలు పెరిగినా కూడా సబ్సిడీ ధరకే రైతులకు అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి 450 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లకు అనుమతి ఇచ్చామని, అలాగే 40 వేల సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు కేటాయిస్తున్నట్టు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారని.. ఇందులో 20,000 యూనిట్లు మొదటి విడతలో ఇన్‌స్టాల్ చేస్తామని వివరించారు. రామగుండం ఎన్టీపీసీలో 4,000 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను దశలవారీగా నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో రూ.12,000 కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో ప్రారంభించారని, రెండో విడతలో 3800 మెగావాట్ల ప్రాజెక్టు పనులు కొనసాగు తున్నాయని చెప్పారు. ఇందులో ఉత్పత్తి చేసే విద్యుత్‌లో 80 శాతం తెలంగాణకే కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. అయితే తెలంగాణ ప్రభుత్వం మొత్తం విద్యుత్ కొనుగోలు చేయకుండా మూడో వంతు మాత్రమే తీసుకుంటోందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీపీసీ ఉత్పత్తి చేసిన మొత్తం విద్యుత్‌ను కొనుగోలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు పూర్తయ్యాయని, మరో 56 మెగావాట్ల సోలార్ ఎ÷-లాంట్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రామగుండంలో 121 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపధ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రెండేళ్లుగా మైనారిటీలకు అన్యాయం చేసి, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల దృష్ట్యా ఓట్ల కోసం ఆ వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తున్నారని అన్నారు. అజారుద్దీన్‌పై, మైనారిటీలపై ప్రేమ ఉంటే రెండు సంవత్సరాల క్రితం ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికార దుర్వినియోగంతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.

# వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...** సాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్ట్‌పై వందలాది రైతు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలన్నారు. గతంలో ఇచ్చిన రూ. 70 కోట్ల జీవో ను పాస్ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు సంబంధం లేకుండా రైతుల బాగు కోసం మత్తడి పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు అనే మాటను నిజం చేయాలంటే రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గతంలో కట్ట తెగినప్పుడు అప్పటి ప్రజాప్రతినిధులు స్పందించి తొందరగా దీన్ని పూర్తి చేశారని.. అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడా మత్తడిని పునరుద్ధరించాలని కోరారు. మొంథా తుపాను కారణంగా తెలంగాణ మొత్తం రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్, ఖమ్మం రైతులకు మాత్రమే ఎకరాకు రూ. 10 వేలు ఇస్తామన్నట్లుగా విన్నామని చెప్పారు. శంకరపట్నంలో కూడా వరి రైతులు నష్టపోయారని.. వారికి కూడా పరిహారం ఇవ్వాలన్నారు. ఎకరాకు రూ. 10 వేలు కాకుండా ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు చేతికొచ్చిన పంటను రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పుడు పంట కోసిన కూడా 25 శాతం వచ్చే పరిస్థితి లేదన్నారు. అందుకే ప్రభుత్వం రైతుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపి అధికారులను ఫీల్డ్ కు పంపించి పంట నష్టం లెక్కలు తీయాలన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా కేంద్రం తరఫున రైతులకు పంట నష్టం పరిహారం ఇప్పించాలని కోరారు. కల్వల మత్తడి రిపేర్ కోసం ముఖ్యమంత్రితో ఎంపీ మాట్లాడాలన్నారు. అటు ఈ ప్రాజెక్ట్ మీదనే దాదాపు 180 ముదిరాజ్ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని.. వారికి ఇదే జీవనాధారమని చెప్పారు. వెంటనే మత్తడి బాగు చేయించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## చరిత్ర సృష్టిద్దాం రండి

➢ మొదటి పేజి తరువాయి

అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. దానివల్ల కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొంది. ఉగ్రవాదాన్ని దాయాది దేశం పెంచి పోషించింది. ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్రవాదులకు తెలిసింది. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాం. ఆయన ఆకాంక్షలను మేం గౌరవించాం. అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం అని మోదీ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశామని వెల్లడించారు. పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేశారు. ఇందులో సైనిక దళాల కవాతు ఆకట్టుకుంది.

## అధికారుల్లో సమన్వయ లోపం

**మొదటిపేజీ తరువాయి...** జారీ చేశారు. తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపితే ఊరుకోమని అన్నారు. పేరుకుపోయిన చెత్తనంతా క్లియర్ చేయాలని.. ఓరుగల్లును త్వరగా పునరుద్ధరించాలని సీఎం రేవంత్ అన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. అన్ని శాఖలతో సమన్వయంగా ముందుకెళ్లాలని.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని అన్నారు. బాగా దెబ్బతిన్న ఇందిరమ్మ ఇండ్లకు స్పెషల్ కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్ నగరంలో చెరువులు నాళాల కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదలొద్దని హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. చెరువుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోపై లెక్కలు పక్కాగా ఉండాలని ఆదేశించారు.నాళాల కబ్జాపై ఉక్కు పాదం మోపాలని వార్నింగ్ ఇచ్చారు. ఒక్కరితో వందల మంది ఆగం కావద్దని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక ప్రణాళిక ఉండాలని ఆజ్ఞాపించారు. ఇసుక మేటలు వేసిన పొలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేయాలని సూచించారు. ఇండ్లు కోల్పోయిన వాళ్ల లిస్ట్ సిద్ధం చేసి ఇండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ముంపు తీవ్రత పెరిగిందని చెప్పుకొచ్చారు. మరోసారి ఇలాంటి ఘటన జరగకుండా చూసుకోవాలని, వరద ప్రభావంపై పూర్తి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విజిట్ చేయాలని హుకుం జారీ చేశారు. మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకి దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర నిధులు కూడా తెచ్చుకుందామని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఇండ్లు, పంటలు, పశువుల నష్టంపై పూర్తి నివేదిక కావాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆజ్ఞాపించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సిఎం వెంట మంత్రి పొంగులేటి, మేయర్ గుండుసుధారాణి తదితరులు ఉన్నారు.

# ఓట్లడగానికి వస్తే కర్రుకాల్చి వాతపెట్టండి

**మొదటిపేజీ తరువాయి...** రాకపోవచ్చు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలి. అలా చేయకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందన్నారు.కాబట్టి సెంటిమెంట్‌కు తావులేదని, జూబ్లీహిల్స్ అభివృద్ధిని కాంక్షించే వ్యక్తిని గెలిపించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే ఇద్దరు మంత్రులుగా నవీన్‌కు తోడుగా అజారుద్దీన్ కూడా మీ వెంట నడుస్తారని అన్నారు. మీకు ఏ సమస్య ఉన్నా చెప్పడానికి, పరిష్కరించడానికి వీరు పనిచేస్తారని అన్నారు. జూబ్లీహిల్ అభివృద్ధిని గత పదేళ్లుగా ఎందుకు పట్టించుకోలేదో బిఆర్ఎస్ చెప్పాలన్నారు. ప్రపంచమంతా జూబ్లీహిల్స గురించి తెలుసు..కానీ ఇక్కడ సమస్యలపై గతంలో మంత్రిగా ఉన్న కెటిఆర్ ఎందుకు పట్టించుకోలేదో అడగాలన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బిజెపి నుంచి ఉననా బుడ్డ పైస కూడా తీసుకుని రాలేదన్నారు. వారు ఓట్లకోసం వస్తే సరాతం కాల్చి వాతలు పెట్టాలన్నారు. సెంటిమెంట్ పేరుతో ఆశీర్వదించాలని భారత రాష్ట్రసమితి ముందుకొచ్చింది. పీజేఆర్ అకాల మరణం చెందితే ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేశారు. ఆనాడు పీజేఆర్ గౌరవార్థం రాజకీయ వైరుధ్యాన్ని చంద్రబాబు పక్కనపెట్టారు. ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేయడానికి చంద్రబాబు సహకరించారు. కానీ, పీజేఆర్ కుటుంబంపై పోటీకి భారత రాష్ట్రసమితి అభ్యర్థిని నిలబెట్టింది. దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చింది భారత రాష్ట్రసమితి నేతలు కాదా..? అని రేవంత్ మండిపడ్డారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సచ్చిపోయి బీజేపీని గెలిపించిందని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు బీజేపీకి ఓటేసి తెలంగాణలో 8 మంది ఎంపీలను గెలిపించారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని.. ఆ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణకు ఒక్క పైసా అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు.

తెలంగాణ, జూబ్లీహిల్స్‌కు ఏం చేశారని బీజేపీ నేతలు ఇక్కడికి వచ్చి ఓట్లు అడుగుతారని నిలదీశారు. వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా సీఎం రేవంత్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామనే నమ్మకం ఉందన్నారు. రాజకీయాల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయని.. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చన్నారు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలని.. మనకోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందని అన్నారు. పీజేఆర్ కుటుంబపైనే అభ్యర్థిని నిలబెట్టిన బీఆర్ఎస్ కు ఇప్పుడు సానుభూతి ఓట్లు అడిగే హక్కు ఉందా..? అని రేవంత్ ప్రశ్నించారు.

## తుఫాన్ ప్రభావంతో నేల కొరిగిన పంట పొలాలను పరిశీలించిన రామగుండం బిజెపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి..!

### ప్రభుత్వం తరుపున రైతులను ఆదుకోవాలని కలెక్టర్ కి వినతి పత్రం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మోంథా తుఫాన్ ప్రభావంతో రామగుండం నియోజకవర్గ ప్రాంతంలోని పలు గ్రామాలలో నేలకొరిగిన పంటలను శుక్రవారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి రామగుండం బీజేపీ ఇంచార్జీ కందుల సంధ్యారాణి పరిశీలించి రైతులను పరామర్శించారు. రైతులను కలిసి పంట నష్టం వివరాలలో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షంతో నష్టపోయిన పంటలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి నష్టపోయిన రైతులకు ఎకరానికి వచ్చే పంట దిగుబడిలో మొత్తానికి కనీస మద్దతు ధర రైతుకు చెల్లించాలని డిమాండ్ చేశారు...కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు చేయకపోవడం వలన పంట నష్టం జరిగినప్పుడు రైతులకు భీమా అందడం లేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రామగుండం బిజేపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్ మరియు వేల్పుకొండ సంపత్, గొల్లూరి పురుషోత్తం,ఆలకుంట మల్లేష్, తీగుట్ల నవీన్,ఉప్పుల నీలయ్య,తోట మహేష్, మల్లెత్తుల శంకర్, సంతపురి మహేష్,జెట్పట్ తిరుపతి,పోరండ్ల నాగరాజు,శశి,మంత్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కి బిజెపి ఇంచార్జ్ సంధ్యారాణి. వినతి పత్రం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం మండలం విలేజీ రామగుండంలో రైతుల సౌకర్యార్థం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.. 800ఎకరాల వ్యవసాయ సాగు భూములున్న ఈ ప్రాంతంలో రామగుండం తో పాటు ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీ, పాముల పేట రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఈ కొనుగోలు కేంద్రం ఉంటుంది అని తెలియజేశారు..గతంలో కూడా చాలా సార్లు విలేజీ రామగుండంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని అయినా కూడా విలేజి రామగుండంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదని తెలియజేశారు. ప్రస్తుతం స్థల యజమాని కూడా సాగు చేస్తుండడంతో ఎక్కడ స్థలం లభ్యం కావడంలేదన్నారు.విలేజీ రామగుండంలో అయితే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా సింగరేణి స్థలం కూడా అందుబాటులో ఉందని తెలియజేశారు... రైతులకు సౌకర్యార్థం రామగుండం మండలం విలేజీ రామగుండంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగలరని విన్నవిస్తూ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు...వారు దానికి సానుకూలంగా స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్ మరియు పోరండ్ల నాగరాజు,శశి,మంత్రి సురేష్,వేల్పుకొండ సంపత్, గొల్లూరి పురుషోత్తం,ఆలకుంట మల్లేష్, తీగుట్ల నవీన్,ఉప్పుల నీలయ్య,తోట మహేష్, మల్లెత్తుల శంకర్, సంతపురి మహేష్,జెట్పట్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ పిలుపులో భాగంగా లాప్ టాప్ అందజేసిన వి.హెచ్.ఆర్ హరీష్ రెడ్డి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



హైదరాబాద్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న కరీంనగర్ జిల్లాకు చెందిన నివేదిత అనే విద్యార్థినికి కేటీఆర్ గిఫ్ట్ స్మైల్ పిలుపులో భాగంగా శుక్రవారం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యాల్ల హరీష్ రెడ్డి, కల్వకుంట్ల తారక రామారావు తో కలిసి ఒక లాప్ టాప్ ని అందజేశారు. కేటీఆర్ గిఫ్ట్ స్మైల్ అనే ఒక పిలుపు ద్వారా ఎంతో మంది పేదలకు భరోసాగా మేమున్నామని విహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా మరియు బిఆర్ఎస్ పార్టీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరికో అపన్న హస్తం అందించామని, భవిష్యత్తులో రామగుండం నియోజకవర్గంలోని పేదలకు అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలిచేందుకు ముందుంటామని హరిష్ రెడ్డి తెలిపారు.

## గోదావరిఖని శాతవాహన యూనివర్సిటీలో ఏక్తా దివస్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఏక్తా దివస్ ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కళాశాల ప్రిన్సిపల్ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఇనుగాల మనోహర్ మరియు హాజరై ఏకత దివస్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు అదేవిధంగా భారత దేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క సేవలను కొనియాడారు సర్దార్ పటేల్ దేశంలోని వివిధ సంస్థానాలను ఏకతాటిపై తీసుకువచ్చి స్వాతంత్ర భారత దేశంలో విలీనం చేయడం జరిగిందని ప్రిన్సిపల్ విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు అనంతరం విద్యార్థులచే ఏకతా దివస్ ప్రతిజ్ఞను చేపించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మనోహర్ అధ్యాపకులు డాక్టర్ రవి డాక్టర్ సుధా డాక్టర్ అంబిక డాక్టర్ రఘుపతి అనిల్ కుమార్ రమ్యశ్రీ రవీందర్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విజయవంతమైన “రన్ ఫర్ యూనిటీ”

### సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో యువతీ,యువకులు ముందుకు సాగాలి జిల్లా కలెక్టర్: జితేష్.వి పాటిల్

### సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి నేటి తరానికి ఆదర్శం జిల్లా ఎస్పీ :రోహిత్ రాజు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 31/అక్షరం న్యూస్**

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవంలో భాగంగా శుక్రవారం కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహించిన “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు స్థానికులు, విద్యార్థులు మరియు అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ జెండా ఊపి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ప్రారంభించి... ఉత్సాహంగా రన్ ఫర్ యూనిటీ లో పాల్గొన్నారు.రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడటంలో మనం ఉక్కుమనిషిగా పిలుచుకునే సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా భారతదేశంపై జరుగుతున్న కుట్రలను త్రిప్పి కొట్టడంలో భారతీయులందరూ సమైక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మన దేశం తిరుగులేని శక్తిగా ఎదగాలంటే యువత ప్రతి ఒక్కరూ తమ ఆలోచనలు దేశానికి ఉపయోగపడే విధంగా మలచుకుని తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను కూడా ఈ నెల 21 నుండి ఈ రోజు వరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహితున్న రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర్ణయాలు దేశాన్ని,దేశ ప్రజలను ధైర్యంగా ముందుకు నడపటంలో ఎంతగానో తోడ్పడ్డాయని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో సంస్థానాలను విలీనం చేసి ప్రజలంతా ఐకమత్యంతో జీవించేలా ఆయన చేసిన కృషికి చిహ్నంగా ఆయన పుట్టిన రోజున ఇలాంటి కార్యక్రమాలను ఎల్లప్పుడూ కొనసాగించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,6వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి మరియు కొత్తగూడెం సబ్ డివిజన్లోని ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సహజ ఉత్పత్తులను ప్రోత్సహించండి ప్రకృతి కవి జయరాజు

### ప్రకృతిక కవి జయరాజు, మంగతాయి దంపతులను ఆశ్రమం సభ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ అక్టోబర్ 31/అక్షరం న్యూస్**



సహజసిద్ధమైన, రోగాలురాని, సువాసనలతో కూడిన ఉత్పత్తులను నిత్యజీవితంలో, కుటుంబ సమేతంగా వాడుకోవాలని సహజ ప్రకృతి కవి, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపకులు, కాలోజీ అవార్డు గ్రహీత డాక్టర్. జయరాజు అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక బస్టాండ్ సమీపంలో గల “ఉదయం నేచర్ క్యూర్ సెంటర్లో” కుంకుడు కాయల రసంతో తయారుచేసిన ఐదు రకాల ప్రొడక్ట్స్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లాలో, అంతర్జాతీయంగా పేరుగాంచిన లోకసాని పద్మా రెడ్డి అనే రైతు ప్రకృతి సహజసిద్ధంగా కుంకుడుగాయలతో అనేక రకాల ప్రొడక్ట్స్ ని తయారు చేస్తున్నారని తెలిపారు. నిజ జీవితంలో మన వాడుకునే అన్ని రకాల ఉత్పత్తులు ఇక్కడ లభిస్తాయని వెల్లడించారు. దీని ద్వారా అనేక రకాల అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ లాంటి మహమ్మారిని సైతం ఓడించడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రకృతి ప్రేమికులందరూ ఈ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి పరిరక్షణ ధ్యేయంగా, నిరంతరం సమాజ సేవలో, ప్రకృతి సేవలో తరిస్తున్న ప్రకృతిక కవి జయరాజు, మంగతాయి దంపతులను ఆశ్రమం సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ప్రకృతి ఆశ్రమం సభ్యులు స్థానిక ప్రకృతి వైద్యులు సుగుణారావు, రిటైర్డ్ సింగరేణి జిఎం శనగ వెంకటేశ్వర్లు, మనకీ బాత్ మొక్కల రాజశేఖర్, కరాటేలో గిన్నిస్ హోల్డర్ మాటూరు మహావిష్ణుమూర్తి, దయానందసాగర్, బంగారి శంకర్, శోభారాణి, దశరథ్ రజ్వాలు పాల్గొనగా చిన్నారి నైనిక రజ్వా జయరాజు దంపతులకు మొక్కను అందించి అభినందనలు అందుకున్నారు.

# గోదావరిఖనిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ సామాగ్రి విక్రయాలు జరుపకూడదు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సామాగ్రి విక్రయాలు జరపకూడదని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి టోకు వ్యాపారులను కోరారు. అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు కళ్యాణ్ నగర్ టోకు వ్యాపారులతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన జరుగుతున్న అనర్ధాలనువారికి వివరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై నిషేధాన్ని పకడ్బందీ గా అమలు చేయడానికి వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి భారీ ఎత్తున జరిమానాలు విధించడం జరుగుతుందని అన్నారు. ఇతర ప్రాంతాల నుండి నగరానికి రవాణా అవుతున్న నిషేధిత ప్లాస్టిక్ సామాగ్రి గురించిన సమాచారం నగర పాలక సంస్థకు అందించి సహకరించాలని కోరారు. కాగా తమకు మూడు రోజులు గడువు ఇవ్వాలని టోకు వ్యాపారులు కోరుతూ ఆ తరువాత నిషేధిత ప్లాస్టిక్ సామాగ్రి విక్రయాలు జరపబోమని స్వచ్ఛందంగా హామీ పత్రం రాసి ఇచ్చారు. ప్లాస్టిక్ కారణంగా జరుగతున్న హాని ని వివరించి ప్రత్యామ్నాయ%శీ%గా భూమిలో త్వరగా కలిసిపోగలగిన వస్త్రం , జనప నార , కాగితం వంటి వస్తువులతో తయారు చేసిన వస్తువులు వాడేలా సంఘాల సమావేశాల్లో స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించాలని మెప్మా సిబ్బందికి డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , మెప్మా టి ఎం సి మౌనిక , సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం , సంపత్ , సీనియర్ అసిస్టెంట్ లు కల్ రామ్ , శ్రీ పాల్ తదితరులు పాల్గొన్నారు.కాగా తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం పై 53 వ డివిజన్ కళ్యాణ్ నగర్ లో రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎకో వారియర్స్ ప్రతినిధులు కరుణాకర్ . మహేందర్ , సానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు,

# ఎన్టిపిసి ఆధ్వర్యంలో మల్యాలపల్లిలోస్మశానవాటిక పనులకు శ్రీకారం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరము న్యూస్**



గత కొన్నేళ్లుగా అభివృద్ధి పనులు లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పెద్దపల్లి జిల్లా మల్యాలపల్లి గ్రామ ప్రజలకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. గ్రామస్థుల ఆందోళనల నేపథ్యంలో ఎన్టీపీసీ అధికారులు గ్రామానికి వచ్చి పలు సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.

ఎన్టీపీసీ ప్రభావిత గ్రామమైన మల్యాలపల్లిలో 40 ఏళ్లుగా రిజర్వాయర్ ఒడ్డున జరుగుతున్న దహన సంస్కారాలకు ఆటంకం కలిగించడం, పశువులు మేత కోసం వెళ్లడాన్ని అడ్డుకోవడం వంటి సమస్యలు గ్రామస్థుల ఆగ్రహానికి కారణమయ్యాయి. ఈ విషయమై వారు ఎన్నిసార్లు ఎన్టీపీసీ అదనపు ప్రధాన కార్యాలయానికి వెళ్లి విజ్ఞప్తులు చేసినా స్పందన లేకపోవడంతో గ్రామస్థులు ఇటీవల గ్రామంలో జరుగుతున్న పైపులైన్ మరమ్మత్తు పనులను నిలిపివేశారు. ఈ నేపథ్యంలో ఎన్టీపీసీ మనవవనరుల విభాగం అధికారులైన ప్రవీణ్ చౌదరి, సూర్యనారాయణ, భూక్య సక్రు బుధవారం సాయంత్రం గ్రామానికి చేరుకుని గ్రామస్తులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ పలు డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై అధికారులు గ్రామస్థులకు పలు హామీలు ఇచ్చారు. మొదటి దశలో స్మశానవాటిక నిర్మాణానికి స్థలం చదును చేసే పనులు ఈరోజే ప్రారంభించామని తెలిపారు. అలాగే పశువులకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు రిజర్వాయర్ పక్కన ఉన్న బావిని వినియోగంలోకి తీసుకొచ్చే పనులు మొదలుపెట్టామని చెప్పారు. ఇదే విధంగా పశువుల కోసం రిజర్వాయర్ ప్రహరీ సమీపంలో నీటి తొట్టెలు నిర్మాణం, పొలాలకు నీటిని మళ్లించే మత్తడి కాలువ మరమ్మత్తు పనులు త్వరలో ప్రారంభిస్తామని, గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులకు స్థలం కేటాయించగానే వాటిని త్వరితగతిన పూర్తి చేస్తామని అధికారులు భరోసా ఇచ్చారు. ఈ పరిణామాలతో గ్రామ ప్రజల్లో కొంత ఉత్సాహం నెలకొంది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం కనబడుతుందనే ఆశావహ వాతావరణం గ్రామంలో నెలకొంది.



# హత్యాయత్నం కేసులో వ్యక్తికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ అక్టోబర్ 31/అక్షరం**

లీగల్ న్యూస్: కొత్తగూడెం పట్టణ లక్ష్మీదేవిపల్లికి చెందిన ఒక వ్యక్తిని తీవ్రంగా గాయపరిచిన కేసులో వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె.కిరణ్ కుమార్ శుక్రవారం తీర్పు చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం గిరిప్రసాద్ కాలనీ కి చెందిన మునుగుపాటి మంగమ్మ తన ఫిర్యాదులో పేర్కొంటూ భర్తను ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో 2019 జూన్ 24 న మధ్యాహ్నం తన భర్త పని ముగించుకొని ఇంటికి వస్తుండగా గోరంట్ల లక్ష్మీనారాయణ తన దగ్గర దాచిన కత్తితో తన భర్త రాంబాబు ను పొడిచాడు. రక్త గాయాలైనయని తనకు తెలవగా నే వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించానని చుట్టుపక్కల వారు చూడగా వాళ్ళు ఇద్దరు పారి పోయినారని లక్ష్మీదేవి పల్లి గిరి ప్రసాద్ కాలనీకి చెందిన గోరంట్ల లక్ష్మీనారాయణ, పునుగుపాటి కోటమ్మల పై చుంచుపల్లి పి.యస్.లో అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ కే. నరేష్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జి షీట్ దాఖలు చేశారు .కోర్టులో 9 మంది సాక్షుల విచారణ అనంతరము గోరంట్ల లక్ష్మీనారాయణ పై నేర%శీ% రుజువు కాగా మూడు సంవత్సరముల కారాగార శిక్ష , రూ.10,000/- జరిమానా చెల్లించాలని లేనియెడల మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. పునుగుపాటి కోటమ్మ పై నేరం రోజు కాలేదని కేసు కొట్టి వేశారు. కారం రాజారావు ప్రాసిక్యూషన్ ను నిర్వహించారు. ప్రస్తుత లక్ష్మీదేవి పల్లి ఎస్సై జి.రమణారెడ్డి, కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య, కోర్టు లైజాన్ ఏం.శ్రీనివాస్( కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి.ఎస్. అశోక్ లు సహకరించారు.

# చేపల పెంపకంతో బహుళ ప్రయోజనాలు

**గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలపడేందుకు చేపలపెంపకం దోహదం**

**జలవనరులు నిత్యం సజీవంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలి**

**ప్రతిఒక్కరు గ్రామీణ జలసంపద సంరక్షణకు కృషి చేయాలి ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు**

**సింగభూపాలెం చెరువులో 74,100 చేపపిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /సుజాతనగర్/ అక్టోబర్ 31/ అక్షరం న్యూస్:**



గ్రామీణ ప్రజల ఆర్థిక వ్యవస్థ బలపడేందుకు చేపల పెంపకం దోహదపడుతుందని, సొసైటీలగా ఏర్పడి గ్రామీణ ప్రాంతాల్లోని చేపల చెరువులను అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదిగేందుకు ముందుకు రావాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఉద్ఘాటించారు. సుజాతనగర్ మండలం, సింగభూపాలెం చెరువులో మత్యశాఖ మంజూరు చేసిన 74100 చేపపిల్లలను శుక్రవారం అయన చెరువులో విడుదల చేశారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు జీవనాధారంగా నిలుస్తాయని, చేపల పెంపకం ద్వారా రైతులు, మత్స్యకారులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. ప్రతి చెరువు సజీవంగా ఉండేలా సంబంధిత శాఖల అధికారులు తమవంతు భాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. చేపలపెంపకం ద్వారా ఆర్థికతోడ్పాటు మాత్రమే కాకుండా వాతావరణ సమతుల్యతకు, పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. స్థానిక మత్స్యకార సంఘాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. చెరువుల సంరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంఘాల ద్వారా చేపల పెంపకాన్ని విస్తరించాలని, ప్రభుత్వం, అధికారులు చేపల ఆహారం, విత్తనాల సరఫరాపై దృష్టి పెట్టాలని కోరారు. ప్రజా భాగస్వామ్యంతో చెరువులను అభివృద్ధి అభివృద్ధిచేసి స్థిరమైన ప్రగతి సాదించేందుకు శాక్తివంచన లేకుండా కృషిచేస్తానని స్పష్టం చేశారు. మత్యశాఖ జిల్లా అధికారి అహ్మద్ ఇంతియాజ్ ఖాన్, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో భారతి, వ్యవసాయశాఖ అధికారిని నర్మదా, వివిధశాఖల అధికారులు కిషన్, బి శ్రీనివాస్, రాయల నాగేశ్వర్రావు, రమాదేవి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, మండె హన్మంతరావు, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, మధ్యసొసైటీ నాయకులు బానోత్ సూర్య, పిట్టల శైలు, పొదిల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ 41వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం మీడియాను ఉద్దేశించి నాయకులు గట్ల రమేష్, యాకుబ్ మాట్లాడుతూ, దేశ మాజీ ప్రధానిగా స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నో గొప్ప పనులకు శ్రీకారం చుట్టారని, దేశంలో నిరుపేదలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో"గరీబీ హటావో అనే నినాదంతో క్షేత్రస్థాయిలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారిని ఉన్నత స్థితికి తీసుకురావడానికి అనేక ప్రయత్నాలు చేశారని, దేశంలోని బ్యాంకులను జాతీయకరణ చేసేటువంటి కార్యక్రమాలు చేశారని,దేశంలో ఎమర్జెన్సీ జరిగిన సమయంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో సఫలీకృతమై ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా గా కీర్తింపబడిన మొట్టమొదటి మహిళా ప్రధానిగా చరిత్ర పుటల్లో నిలిచారని,వారి ఆశయాలను కొనసాగించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు, ఎండీ. ముస్తఫా, తిప్పారపు శ్రీనివాస్, బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణు, కళ్యాణి సింహాచలం, ధూళికట్ట సతీష్, సన్నీ భాయ్, శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణ్, గుర్రం గోపి, అల్లి శంకర్, చెరుకు శంకర్, హఫీజ్, కుమార్, అడప కృష్ణ, వెంకటేష్, రాంకీ లతో పాటు తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులున్నారు..

# బాలలందరూ సురక్షితంగా ఉండాలి

## సంతోషకరమైన బాల్యాన్ని ఆనందించాలి

**బాలలు సురక్షిత అంతర్జాలాన్ని వినియోగించేలా చూడాలి...**

**బాలలు ఫోన్ వినియోగించేటప్పుడు తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి**

**ఆన్లైన్ వేధింపులకు గురికాకుండా అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి: ఎం రాజేందర్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 31/ అక్షరం న్యూస్**

బాలల అంతర్జాలాన్ని ( ఫోన్) వినియోగించేటప్పుడు తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నిరంతర పర్యవేక్షణ ఎంతో అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం రాజేందర్ పేర్కొన్నారు . స్కోప్ ఆర్డి చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టు మీటింగ్ హాల్ నందు జిల్లాస్థాయి అధికారులకు భరోసా షీ టీం, బాలల సంక్షేమ కమిటీ, సైబర్ క్రైమ్ మరియు పారా లీగల్ వాలంటీర్లకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం రాజేందర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో అంతర్జాలము చరవాణి, కంప్యూటర్, ట్యాబ్ మొదలగునవి వినియోగించడం ఆవశ్యకమైన సమయంలో పిల్లలు వాటిని వినియోగించేటప్పుడు అనేక రకాల వేధింపులకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. అతిగా వినియోగించడం వలన బాలలు అనేక రకాల మానసిక శారీరిక సామాజిక రుగ్మతలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అంతర్జాలాన్ని సద్వినియోగం చేసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అలా కాకుండా సామాజిక మాధ్యమాలను అతిగా వినియోగించడం వల్ల వారి జీవితంలో విలువైన సమయాన్ని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు . కావున పారా లీగల్ వాలంటీర్లు మరియు అందరూ ఈ విషయాల పట్ల విరివిగా జిల్లా అంతట విస్తృత ప్రచారం చేయాలని, గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి చేరాలని సూచించారు . జిల్లా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా బాలలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని నల్సా పథకాలు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే ప్రయోజనాలను పారా లీగల్ వాలంటీర్లు నిరంతరం గ్రామస్థాయిలో ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఆన్లైన్ మోసాల పట్ల 1930 నెంబర్ కు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు . స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ సుజాత మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా బాలలు మహిళలు సురక్షితంగా ఉండడానికి గత 33 సంవత్సరాలుగా ప్రభుత్వ రంగ సంస్థలతో కలిసి పని చేస్తున్నందుకు సంతోషంగా ఉందని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లలు నిమిషానికి 16 మంది అంతర్జాలం ద్వారా వేధింపులకు గురవుతున్నారని, దానిని 0 కి తీసుకురావడమే లక్ష్యంగా నిరంతరం శిక్షణా కార్యక్రమాలు అవగాహన కార్యక్రమాలు సంబంధిత శాఖల ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో బాలలందరూ సురక్షితంగా ఉండాలని సంతోషకరమైన బాల్యాన్ని ఆనందించాలని తమ ఆశయమని తెలిపారు. అలాగే బాలల సంబంధించిన సమస్యలు ఏమున్నా చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలిపి రక్షణ పొందాలని తెలిపారు .అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అంతర్జాల నిపుణుడు బాలినేని వెంకీ నాయుడు ఆన్లైన్లో మోసాలు ఏ విధంగా జరుగుతాయి అనవసరమైన యాప్లను ఎలా గుర్తించాలి, మొబైల్ ఫోన్లో అనవసరమైన లింకులు వెబ్సైట్లు యాప్ల ఇన్స్టాల్ కాకుండా టూల్ కిట్స్ ఎలా ఉపయోగించాలి, డీప్ ఫేక్ న్యూస్ ఎలా గుర్తించాలి, పిల్లలకు ఫోన్ ఇచ్చినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కె సుజాత, సైబర్ నిపుణుడు వెంకీ నాయుడు, బాలినేని, భరోసా ఎస్ఐ అరుణ, షీ టీం ఎస్ఐ రమాదేవి, సైబర్ క్రైమ్స్ ఎస్సై షేక్ జుబేదా, బాలల సంక్షేమ సమితి సభ్యులు అంబేద్కర్, సుమిత్రాదేవి, సాధిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను నిర్వీర్యంచేస్తున్న కేంద్రంపై కార్మికవర్గం తిరగబడాలి

**కార్మికవర్గపోరాటంలో ఏఐటీయూసీది అజరామర అధ్యాయం**

**కార్మికుడు అనుభవించే ప్రతిహక్కు ఏఐటీయూసీ సాధించిందే**

**కార్మికుల హక్కులకోసం 106ఏండ్లుగా పోరాడుతుంది ఏఐటీయూసీనే**

**ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**జిల్లా కేంద్రంలో ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ వేడుకలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 31/అక్షరం న్యూస్:**



భారతదేశ కార్మికవర్గ పోరాట చరిత్రలో ఏఐటీయూసీది అజరామరమైన అధ్యాయమని, స్వాతంత్ర్య సమరంలోనూ, ఆ తర్వాత కార్మిక హక్కులకోసం సాగిన ప్రతి ఉద్యమంలోనూ ఏఐటీయూసీది ప్రముఖపాత్ర అని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా పేర్కొన్నారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా సంఘటిత, సంఘటిత కార్మిక అడ్డాలు, కార్మికవాడల్లో జరిగిన ఉత్సావాల్లో పాల్గొన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం, మున్సిపల్, ఆటో, భవన నిర్మాణ కార్మిక అడ్డాల్లో జెండాలు ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో సాబీర్ పాషా మాట్లాడుతూ ఏఐటీయూసీ లక్ష్యం కేవలం జీతాల పెంపు మాత్రమే కాదని, కార్మికుల గౌరవం, సామాజిక భద్రత, సమానత్వం సాధించడమేనని పేర్కొన్నారు. 106ఏండ్ల సుదీర్ఘమైన పోరాట చరిత్రలో కార్మికులకు అనేక హక్కులను సాధించిపెట్టడంతోపాటు సాధించుకున్న హక్కులను పరిరక్షించేది ఏఐటీయూసీనేనని అన్నారు. కార్మికుడు అనుభవిస్తున్న ప్రతి హక్కువెనుక ఏఐటీయూసీ పోరాటం, త్యాగం ఉందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులు, ప్రజలకోసం కాకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని, హక్కులను, చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మారుస్తూ, సవరిస్తూ శ్రామికులకు తీరని అన్యాయం చేస్తోందని, ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ పుట్టినరోజు కార్మిక వర్గం యొక్క ఐక్యతకు ప్రతీక అని అన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక ఉద్యమాన్ని మరింత బలంగా తీర్చిదిద్దాలని ఏఐటీయూసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్మికులు సంఘటిత శక్తితో పోరాడితే ఏ ప్రభుత్వమైనా తలవంచక తప్పదని, ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక ధోరణిని ఎదుర్కోవడానికి కార్మికులను చైతన్యవంతం చేసేబాధ్యతను ఏఐటీయూసీ నిర్వర్తిస్తోందన్నారు. కార్యక్రమాల్లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, కార్యదర్శి గెద్దాడు నగేష్, నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జునరావు, జక్కుల గట్టయ్య, కె రాములు, కిష్టాఫర్, సందెబోయిన శ్రీనివాస్, హుమాయూన్, ఎస్ నాగేశ్వరరావు, కిష్టాఫర్, కృష్ణయ్య, మాచర్ల శ్రీనివాస్, కె నవీన్, నతగిరి లక్ష్మి, గుడిపాటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్

## నూతన కార్యవర్గం ఎంపిక



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**


సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ 12వ మహాసభ ఎన్టిపిసి సిఐటియు ఆఫీసులో శుక్రవారం నిర్వహించారు. ప్రారంభ సూచకంగా సిఐటియు జెండాను కే పురుషోత్తం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు జి లక్ష్మారెడ్డి,, ఏ రమేష్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, కార్యదర్శి ఎర్రవెల్లి ముత్య%శీ% రావ్ హాజరయ్యారు వేల్పుల కుమారస్వామి ప్రారంభ ఉపన్యాసం చేస్తూ కేంద్రాల్లోని మోడీ ప్రభుత్వం కార్మిక హక్కుల్ని కాలరాస్తూ ప్రభుత్వంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పగించే చర్యలు చేపడుతున్నది., కార్మికుల్ని కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు సమ్మెహక్కు యూనియన్ స్థాపించుకునే హక్కు, సంక్షేమ హక్కులు, కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. అంతేకాదు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్న కనీస వేతనం రూ 26,000,/ లు నిర్ణయించడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఎన్ టి పి సి, సింగరేణి ఆర్ ఎఫ్ సి ఎల్, రైల్వే ఆయిల్ సెక్టార్ తదితరంగాలకు వర్తించే జీవోల సవరణ కాలపరిమితి దాటి మూడు సంవత్సరాలు కావస్తున్నా కేంద్రాల్లోని మోడీ ప్రభుత్వం జీవో సాధించడం లేదు, అలాగే తెలంగాణలో గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క జీవో కూడా సవరించలేదు. కార్మిక సంఘాల పోరాటంతో ఐదు జీవోలు ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన గెజిట్ చేయలేదు, పారిశ్రామికవేత్తల ఒత్తిడితో జీవో 22 విడుదల చేయకుండా తొక్కిపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న జీవో లు సవరణ చేయకుండా కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తున్నారు. రాబోయే కాలంలో లేబర్ కోడ్ ల రద్దు కోసం జీవోలు సవరణ కోసం ఎన్టిపిసి యాజమాన్యం ఒప్పందాల అమలు కోసం కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. తీర్మానాలు 1) ఎన్ టి పి సి లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రమోషన్ పాలసీ అమలు చేయాలి 2) పోలీస్ వెరిఫికేషన్ (%జూజఎ%)రద్దు చేయాలి 3) 2023 ఆగస్టు నుండి రిక్రూట్ అయినా కాంటాక్ట్ కార్మికులకు పూర్తిస్థాయిలో అలవెన్సులు చెల్లించాలి అలాగే ఒకరోజు ఆబ్సెంట్ అయినా అలవెన్స్ కటింగ్ మానుకోవాలి 4) ఎన్ టి పి సి తెలంగాణ ప్రాజెక్ట్ స్టేజ్ వన్ అండ్ టు లో పనిచేస్తున్న వివిధ రకాల కాంట్రాక్ట్ కార్మికులకు 17.44? మరియు ఇతర అలవెన్సులు చెల్లించాలి, మరియు వాష్ రూమ్స్, రెస్ట్ రూమ్స్ ఇతర సౌకర్యాలు కల్పించాలి5) పిఎఫ్ వేజ్ 15000/- మరియు ఈఎస్ఐ 21000/- వేజ్ లిమిట్ ను ఎత్తివేయాలి అలాగే ఈఎస్ఐ 100 పడకల హాస్పిటల్ ను త్వరగా పూర్తి చేయాలి 6)ఎన్ టి పి సి రామగుండం, తెలంగాణ ప్రాజెక్టులలో స్థానికులకు 90% ఉద్యోగాలు కల్పించాలి. ఈ తీర్మానాల అనంతరం నూతన కమిటీ 33 సభ్యులతో ఎన్నుకోవడం జరిగినది. ఈ కమిటీకి అధ్యక్ష, కార్యదర్శులుగా ఎండి యాకూబ్, గిట్ల లక్ష్మారెడ్డి మరియు గౌరవ అధ్యక్షులుగా ఎర్రవెల్లి ముత్యంరావు ఉపాధ్యక్షులు నాంసాని శంకర్ ,ఎం రామాచారి, కె మల్లేష్ ,కె రాజ్ కుమార్ ,కె పురుషోత్తం. కోశాధికారి దండ రాఘవరెడ్డి. కార్యదర్శులు ఎండి షమీం, ఏ రమేష్ ,టి రవీందర్ ,బి అర్జున్ ,బి అశోక్ మరియు కమిటీ మెంబర్స్ గా 18 మందిని ఎన్నుకున్నారు.



# పండుగ వాతావరణంలో పరుగుపందెం.....

### రన్ ఫర్ యూనిటీ.... ముస్తాబాద్‌లో 2కే రన్...
### పోటీ పడి పరుగులు పెట్టిన యువత...
### విజేతలకు బహుమతులు అందజేత...



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ - 31(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రం లో శుక్రవారం ఉదయం 2కే రన్ నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్వహించిన 2కే రన్ను స్థానిక ఎస్ ఐ గణేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఇందులో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ నుండి ప్రారంభమైన రన్ ఏ ఎం ఆర్ గార్డెన్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమగ్రతకు నిలువెత్తు రూపమన్నారు. స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. వందలాది స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన అచంచలమైన కృషి, అకుంఠిత దీక్ష ఎప్పటికీ మరువలేనివన్నారు. పటేల్ దార్శనికత, రాజనీతిజ్ఞత కారణంగానే నేడు మనం చూస్తున్న సమగ్ర భారతదేశం సాధ్యమైందని వెల్లడించారు. ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, దేశభక్తికి, త్యాగం, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమని, ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయం నేటికీ మనందరికీ స్ఫూర్తినిస్తుందని చెప్పారు. 'రన్ ఫర్ యూనిటీ' ద్వారా సర్దార్ పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ, మన దేశ సమగ్రతను, ఐక్యతను పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తుచేసుకుందామని తెలిపారు. ఈ రన్‌లో పాల్గొనడం ద్వారా, మనం సర్దార్ పటేల్ వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు ఐక్యతా సందేశాన్ని అందిద్దామని పేర్కొన్నారు. అనంతరం పలువురు రాజకీయ యువ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉదయం నడక అల వాటు చేసుకోవాలని ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో తోడ్పాడుతుందని తెలిపారు. యోగ, వ్యాయామం చేయడంవల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారుఈ కార్యక్రమంలో స్థానికులు, క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -31(అక్షరం న్యూస్ )**

నిరుపేద కుటుంబానికి కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ 50కిలో ల బియ్యాన్ని అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. ముస్తాబాద్ మండల కేంద్రం లోని ఇందిరమ్మ కాలనీ లో మహమ్మద్ అజిమోద్దీన్ వారం రోజుల క్రితం మృతి చెందడం తో వారి కుటుంబాని స్థానిక నాయకులతో కలసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షులు ఎండీ జాంగీర్, కరీం, రాజు, శేఖర్, మహేష్, నిజమోద్దిన్, పాల్గొన్నారు

# హరీష్ రావును పరామర్శించిన అక్కరాజు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -31(అక్షరం న్యూస్ )**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణరావు కొన్ని రోజులుగా వృద్ధాప్య సమస్యలు, అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందడం తో వారి ని రాష్ట్ర టీ ఆర్ ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ అక్క రాజు శ్రీనివాస్ శుక్రవారం హరీష్?రావు నివాసానికి వెళ్లి హరీష్ రావు ను పరామర్శించారు. హరీష్ రావు తండ్రి సత్యనారాయణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# డిసెంబర్ 26న ఖమ్మం గుమ్మం ఎరుపెక్కాలి

### వందేళ్ళ ఉత్సవం అట్టహాసంగా జరుపుకుందాం....
### కమ్యూనిజం అజరామరం... మరో వందేళ్లయిన ఇదే స్ఫూర్తి....
### యువత పెద్ద ఎత్తున రాజకీయాల్లో రావాలి సిపిఐ జిల్లా కార్యదర్శి : ఎస్.కె.సాబీర్ పాషా




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ అక్టోబర్ 31/ అక్షరం న్యూస్ :**

ఖమ్మం కేంద్రంగా జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ శాతాబ్ది ఉత్సవాల ముగింపు ఉత్సవాన్ని అట్టహాసంగా జరుపుకుందామని, డిసెంబర్ 26న ఖమ్మం గుమ్మం ఎరుపెక్కాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ పాల్వంచ పట్టణ కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ శత వసంత ఉత్సవాలకు 5 లక్షల మంది ప్రజలతో పాటు 40 దేశాలకు చెందిన ప్రతినిధులు తరలిరానున్నారని తెలిపారు. ఖమ్మం వేదికగా జరిగే ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని ఇందుకోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని చెప్పారు. సిపిఐ పోరాటాలను ఉద్యమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ చరిత్రను వివరించాలని సూచించారు. కమ్యూనిస్టుల పని అయిపోయింది అని అంటున్న వారి నోళ్లు మూతపడేలా ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ వేడుక ఉండబోతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు రాజ్యాలు వస్తున్నాయని, ప్రజలు పాలకులు సైతం కమ్యూనిస్టులను కోరుకుంటున్నారని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ముందుకు సాగితే రాజ్యాధికారం చేపడతామని అన్నారు. శతవసంతాల ముగింపు సభ వేదికగా కమ్యూనిస్టు పార్టీ మరింత పురోగమన దిశగా ముందుకు సాగాలని, యువత పెద్ద ఎత్తున రాజకీయాలకు వచ్చి నూతన శకానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే సమ సమాజ స్థాపన జరుగుతుందని చెప్పారు. శత వసంత ఉత్సవాల జయప్రదంకోసం లక్ష్యాలను సభ్యులకు నిర్దేశించారు. సిపిఐ నూరేళ్ల ముగింపు ఉత్సవం విశేషాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీ పద్మజ, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, డి సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, శనగారపు శ్రీనివాసరావు, డి చెన్నయ్య, నరహరి నాగేశ్వరరావు, ఎం.డి.అస్లాం, ఉపేంద్ర చారి, %బూ% రెహమాన్, ఉప్పుశెట్టి రాకేష్, కరీం, మల్లేష్, వాడే లక్ష్మీ, గాలి పద్మ, దాసరి లక్ష్మీ, బిక్కులాల్, జి సత్యనారాయణ, వెంకన్న, బాలాజీ, రామారావు, సంజీవరావు, సర్వయ్య, రామకృష్ణ, కృష్ణ, రామారావు, రవి, కిరణ్, వెంకన్న, అల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వంపై శ్రామికులు తిరగబడాలి

### - కార్పోరేట్ శక్తులను తరిమికొడితేనే కార్మికవర్గానికి మనుగడ....
### - ఏఐటియుసి నేతృత్వంలో పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలి...
### - పాల్వంచలో ఘనంగా ఏఐటియుసి 106వ ఆవిర్భావ వేడుకలు....



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ అక్టోబర్ 31/అక్షరం న్యూస్:**

దేశం నుంచి కార్పోరేట్ శక్తులు, పెట్టుబడిదారులను తరిమి కొడితేనే కార్మికవర్గానికి, ప్రభుత్వరంగ సంస్థలకు మనుగడ ఉంటుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్ పునరుద్ఘాటించారు. ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాల్వంచ పట్టణంలోని భవన నిర్మాణ, మున్సిపల్, పెయింటర్స్, హమాలీ, ఫుట్ పాత్ కార్మికుల అడ్డాలు, అమరవీరుల స్మారక స్థూపాలు, సీపీఐ కార్యాలయంలో ఏఐటియుసి జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన ఆవిర్భావ సదస్సులో వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కార్పోరేట్ యజమానులకు అనుకూలంగా మార్పులు చేస్తూ శ్రామిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడులుగా చేసి కార్మిక హక్కులను హరిస్తోందని విమర్శి ం చారు. సుదీర్ఘకాలంగా ప్రభుత్వరంగంలో నడుస్తున్న రైల్వే, బిఎస్ఎన్ఎల్, భీమా, విమానయాన తదితర రంగాలను కారుచౌకగా కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టి లక్షలాది మంది కార్మికులను, ఉద్యోగులను నిరుద్యోగులుగా మార్చి రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శిం చారు. కార్మికులు, ఉద్యోగులు, ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన మోడీ ప్రభుత్వం ఆదాని, అంబాని లాంటి కుబేరులను మరింత కుబేరులుగా మార్చడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. కేంద్రంలో పన్ను విధానం వల్ల అనేక కంపెనీలు మూతపడి లక్షలాది కార్మికులు వీదినపడ్డారని, దినసరి కూలీలు, చిరువ్యాపారులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వ చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభాన్ని ఎదుర్కొంటుందన్నారు. కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని, మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని, మూలవేతనంతోపాటు కరువు భత్యం చెల్లించాలని, సమాన పనికి సమానవేతనం, కాంట్రాక్టీకరణ రద్దు, కార్మికుల క్రమబద్ధీకరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేస్తున్న వారికి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటిత రంగానికి సమగ్ర హక్కులు పోరాడి సాధించుకోవాల్సిన భాద్యత అందుకోసం ఉద్యమాలవైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. బ్రిటీష్ నిరంకుశ పాలనలో కార్మికులు ఒకచోట గుమిగూడటానికి సైతం నిషేదం ఉన్న పరిస్థితిలో ఏఐటియుసి పోరాడి ట్రేడ్ యూనియన్ చట్టం1926ను తొలి హక్కుగా సాధించిందని, నేడు కార్మికుడు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక ఏఐటియుసి త్యాగం, పోరాటం దాగి ఉందన్నారు. 106ఏండ్లుగా కార్మికులకు ఏఐటియుసి జెండా అండగా ఉందని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఏఐటియుసి అండగా పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డి సుధాకర్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నరహరి నాగేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు వీ పద్మజ, నాయకులు డి చెన్నయ్య, వై. ఎస్.గిరి, బిక్కులాల్, కోరే కృష్ణ, శెట్టి చేరాలు, జి రవి, వెంకన్న, కృష్ణ, అల్లి వెంకటేశ్వర్లు, సర్వయ్య, బిల్లా రంగయ్య, రాము, వెంకట్, బాబు, మహేష్, వెంకన్న, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చిన ఇందిరా గాంధీ

### - కాంగ్రెస్ మండల అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -31(అక్షరం న్యూస్ )**

గరిబీ హఠావో నినాదంతో దేశంలోని పేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నిక, ప్రచారం కు వెళ్లిన వారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ నందన్ నగర్ లోనికాంగ్రెసు పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహెూన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని, బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు.భారతదేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ దేశం కోసం సర్వస్వం దారపోసిన మహనీయురాలు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు నందన్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి పెళ్లికి పుస్తే మట్టెల వితరణ

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ 31(అక్షరం న్యూస్ )**



నిరుపేద వధువు వివాహానికి మానవతా దృక్పథంతో పుస్తే మట్టెల పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన చిట్నీనే ని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు. ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన బొమ్మ మల్లవ్వ దేవయ్య ల పెద్ద కూతురు నేడు వివహం ఉండడం తో వారి ఆర్థిక పరిస్థితి ని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ కొమ్మటి రాజమల్లు వెంకటేశ్వర్ రావు బావమరిది విద్యా సాగర్ రావుకు తెలపడము తో పుస్తె మట్టెలు పంపియడం తో వారికుటుంబం కు అందచేసారు. ఈ సందర్భంగా రాజమల్లు మాట్లాడతూ చిప్పలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం వివాహం చేయడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారని చిట్నే ని వెంకటేశ్వర్ రావు దృష్టికి రాగానే ఆ నిరుపేద కుటుంబానికి సహకారంగా వివాహానికి పుస్తె మట్టెలు అందజేయడం జరిగిందన్నారు.పేదిళ్ల పెళ్లి పెద్దగా ఉంటూ పుస్తె మట్టెలు అందజేస్తూ సేవలందిస్తున్నారన్నారు ఎన్ని ఆస్తులు డబ్బులు సంపాదించిన కలగని సంతోషం నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. కష్టాలలో ఉన్న వారికి మానవత్వంతో మన వంతు సహాయం చేయడం ఎంతో సంతోషకరమనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మ దేవరాజు పోసుగొండ నర్సిములు మేకల ఎల్లయ్య పోడేండ్ల బాల కొమురయ్య పోసుగొండ మల్లేశం దేవయ్య బొమ్మ నాగరాజు మేకల బుచ్చయ్య చీరాల బిక్షపతి బొమ్మఅ%శీ%కుష్ బొమ్మ సతీష్ తదితరులు కుల పెద్ద మనుషులు పాల్గొన్నారు నిరుపేద కుటుంబ సభ్యులు చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# దేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యం:పోలీస్ కమిషనర్**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
జాతీయ ఐక్యత దినోత్సవం "రన్ ఫర్ యూనిటీలో" భాగంగా దేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అలాగే ప్రజలందరూ ఐక్యతగా, బందు భావన కలిగి ఉండాలని, ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, దేశభక్తి, సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. భారత ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ పరుగు లిరన్ ఫర్ యూనిటీలి నిర్వహించారు. ముందుగా జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరుగు కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. రామగుండంపోలీస్ కమీషనరేట్ నుండి రామగుండం మున్సిపల్ టి జంక్షన్ వరకు తిరిగి రామగుండంపోలీస్ కమీషనరేట్ గ్రౌండ్ వరకు పరుగు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సర్దార్ పటేల్ సేవలు, దేశాన్ని ఏక్త బంధంతో కట్టిపడేసిన ఆయన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ప్రేరణ అని మనమందరం ఐక్యతతో, స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశ అభివృద్ధి మరింత సాధిస్తుందని అన్నారు. రజాకార్లను విచిన్నం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఏకం చేసిన స్వేచ్ఛ వాయువులు పీల్చుకునేల కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు రుణపడి ఉండాలని సినీ నటులు సాగర్ అన్నారు. పటేల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని, అందుకు పోలీసుల సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని సిపి అంబర్ కిషోర్ ఝా తెలిపారు. యువత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి, సమైక్యతా భావం ప్రతి ఒక్కరికి చేరేలా తమ వంతు సహకారం అందించాలి అన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్ ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్, సినీ నటుడు సాగర్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన పోలీస్ కమీషనర్

**కుటుంబ సభ్యుల కోసం ఎక్కవ సమయాన్ని కేటాయించాలి :పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఏఎస్ఐ రామస్వామి పెద్దపల్లి పోలీస్ స్టేషన్, హెడ్ కానిస్టేబుల్ ఎస్. తిరుపతి పిసిఆర్ రామగుండం లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్పూర్తిదాయకంగా నిలుస్తారని ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, ఇప్పటి నుండి వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ , ఏఓ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ ఐ లు వామన మూర్తి, మల్లేశం, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగం తో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకెనపల్లిలో బొడ్రాయి విగ్రహ భూమిపూజ -గ్రామంలో ఉత్సవ వాతావరణం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి, అక్టోబర్ 31: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గ్రామ సంప్రదాయాలను నిలబెట్టే దిశగా శుక్రవారం ఆకెనపల్లి గ్రామ ప్రజలు ఘనంగా బొడ్రాయి విగ్రహ భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పుణ్యకార్యాన్ని గ్రామానికి చెందిన దాతలు గాదె స్రవంతి సుధాకర్ దంపతులు స్వయంగా నిర్వహించారు. గ్రామ దేవతల పట్ల విశ్వాసం, భక్తి భావంతో ప్రతి ఏడాది నిర్వహించే బొడ్రాయి – పోచమ్మ ఉత్సవాలు ఈసారి మరింత వైభవంగా జరగనున్నాయి. గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దాతలు మాట్లాడుతూ, "మన గ్రామ సంప్రదాయాలు, దేవాలయాల ప్రతిష్ఠను కాపాడటం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, దేవి ఆశీర్వాదంతో గ్రామం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాం" అన్నారు.



# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**గరీబుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పేరు ఇందిరమ్మ ఎమ్మెల్యే డా మురళీ నాయక్**

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 31/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ నందు ఇండియా (సీసీఐ ) ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ అనంతరం పేదరిక నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన భారతదేశ మహానాయిక శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్ ఈ సందర్భంగాఎమ్మెల్యే డా మురళీ నాయక్ గారు మాట్లాడుతూ పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సీసీఐ ఆధ్వర్యం లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. రైతులకు కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి ) ను కల్పించాలని సీసీఐ అధికారులను ఎమ్మెల్యే కోరారు. దళారులను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా పత్తి రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. పత్తి రైతులు కనీస మద్దతు ధర (ఎంఎస్పి ) కోసం 'కపాస్ కిసాన్ 'మొబైల్ యాప్ ను డౌన్ లోన్ చేసుకోవాలని సీసీఐ అధికారులు కోరారు. పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,ఆర్టీవో నెంబర్ రావుల మురళీ మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.











# కేసముద్రం మునిసిపాలిటీలో చీకట్లో మగ్గుతున్న కాలనీలు

**వీధిలైట్లు నెలల తరబడి వెలగకపోవడం, రోడ్లపై గుంతలు**

**ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేసిన ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి**



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 31/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలో ప్రాథమిక సౌకర్యాల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వీధిదీపాలు వెలగకపోవడం, రోడ్లపై గుంతలు, గేట్వాలు లీకై రోడ్లపై నీరు ప్రవహించడం వంటి సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి ఆరోపించారు. ఈ అంశంపై కేసముద్రం మార్కెట్లో శుక్రవారం ఎమ్మెల్యే మురళి నాయక్ కు ఎంసిపిఐ పార్టీ తరపున వినతిపత్రాన్ని ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి అందజేశారు. ఈ సందర్భంగా మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్, అమినాపురం, సబ్‌స్టేషన్, ధన్నసరి పూర్వగ్రామపంచాయతీల్లో నెలల తరబడి వీధిదీపాలు వెలగడం లేదని తెలిపారు. చాలాచోట్ల లైట్లు కాలిపోయి చీకట్లోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని అన్నారు. గతంలో గ్రామపంచాయతీ కాలంలో లైట్లు కాలిపోతే వెంటనే మార్చేవారని, కానీ మునిసిపాలిటీ అయిన తర్వాత లైట్లు మార్చడంలేదని తెలిపారు. దీనిపై అడిగితే మునిసిపల్ అధికారులు 'డబ్బులు లేవు', 'లైట్లు లేవు' అని తప్పించుకుంటున్నారు," అని విమర్శించారు. ఇక రోడ్ల పరిస్థితి కూడా దయనీయంగా ఉందని అన్నారు. పలు వీధుల్లో గుంతలు ఏర్పడి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గేట్వాలు లీకై రోడ్లపై నీరు ప్రవహించడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. మునిసిపాలిటీ ప్రజల నుండి ఇంటిపన్నులు, నల్లాపన్నులు, ఇతర పన్నులు సక్రమంగా వసూలు చేస్తోందని, కానీ ప్రజల ప్రాథమిక అవసరాలను మాత్రం విస్మరిస్తోందని విమర్శించారు. కాబట్టి వెంటనే వీధిదీపాలను సరిచేయాలి, రోడ్లపై గుంతలకు మరమ్మతులు చేయాలి, గేట్వాలు లీకేజ్ కాకుండా చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్, జూకంటి రమేష్, మర్రిపెళ్ళి నారాయణ, కట్కూరి రాములు, గుండు లక్ష్మినర్సు, ఉల్లి ప్రతాప్, సపావట్ లింబానాయక్, వాంకుడోతు మొగిలితదితరులు పాల్గొన్నారు.

## భాంజీపేట వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

-స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 31: బాంజీపేట వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు ఇబ్రహీంపూర్ చెరువు వ త్తడి వద్ద బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబందిత

అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ఇబ్రహీంపూర్ చెరువు మత్తడి వద్ద దెబ్బతిన్న రోడ్డుతో పాటు భాంజీపేటలో వరద నీటికి కొట్టుకపోయిన వాగుపై తాత్కాలికంగా నిర్మించిన బ్రిడ్జి.. రోడ్డును ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భాంజీపేట వాగుపై శాశ్వత ప్రతిపాదికన బ్రిడ్జి నిర్మించడానికి సుమారు రూ.10 కోట్లు ఖర్చువుతుందని, బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడానికి దాదాపు సంవత్సర కాలం పడుతుందని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వానికి రైతులతో పాటు ప్రజలు అండగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, జనగామ ఆర్డీవో గోపిరామ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కోళ్ల రవిగౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు మహమ్మద్ భాషుమియా, పర్ష సిద్దేశ్ గొరిగె రవి, తహసీల్దార్ పణికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మల్లికార్జున్ రావు



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ),

అక్టోబరు 31: గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి కె.మల్లిఖార్జున్ రావు అన్నారు. హైదరాబాద్ లో ని రామంతపూర్ డి.కె. ప్రభుత్వ హెూమియో ఆస్పత్రి ఆధ్వర్యంలో మండలంలోని ఖిలాషాపూర్ లో శుక్రవారం వయోమిత్ర హెూమియో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వృద్ధులలో కనిపించే వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మం దులు పంపిణీ చేశారు. వ్యాది తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని హైదరాబాద్ ప్రభుత్వ హెూమియో ఆస్పత్రికి సిఫారసు చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు నోమియా, గీతారెడ్డి, మమత, కమలహాసన్, స్రవంతి,రామ్ కిషన్,కుమార్, ఎఎన్ఎం యమున. పంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరంన్యూస్)అక్టోబరు 31:

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోఆమె విగ్రహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారు జోడు రాంబాబు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, లింగాజీ, నాయకులు మేకల నరేందర్, ఎండి. బాషమియా, గాదె మహేందర్ రెడ్డి, తోటకూరి రమేష్, పర్ష సిద్దేశ్,కావటి భాస్కర్, కడారి రవి, లోనే శ్రావణ్ కుమార్, కిరణ్, ఇబ్రహీం పాష, రాజు కుమార్, మహ్మద్ అబ్బాస్ మియా తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నాప్, అత్యాచారం కేసులో నేరస్తునికి 25 సంవత్సరాల జైలు శిక్ష 30 వేల రూపాయల జరిమానా

మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 31/అక్షరం న్యూస్ :-

కల్వల గ్రామ శివారు వెంకట్రాం తండా కు చెందినా భూక్యా శ్రీను తండ్రి హాచ ,వయస్సు 28 సంవత్సరాలు ,కులం,లంబాడా, వృత్తి వ్యవసాయం అనే వ్యక్తి పైన 2018 సంవత్సరం బాదితురాలి తల్లి ఫిర్యాదు పైన కేసముద్రం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాగా సాక్ధాదారాలు పరిశీలించిన, సాక్షులను విచారించిన తర్వాత శుక్రవారం జిల్లా పోకసో ఫాస్ట్రాక్ కోర్ట్ న్యాయ మూర్తి శ్రీ ఎండీ.అబ్దుల్ రఫీ నిందితునికి 25 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 30 వేల రూపాయల జరిమానా విధించారు. ఈకేసును దర్యాప్తు చేసిన మహబూబాబాద్ డి.ఎస్.పి.ఏ నరేష్ ని, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్రీ. గణేష్ ఆనంద్ మరియు కే. వెంకటయ్య ను, కోర్ట్ లైసనింగ్ ఆఫీసర్ ఎన్.జీనత్ ఎస్సై, కోర్టు హెడ్ కానిస్టేబుల్ టీ.ఎస్సై దేవానాయక్,మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రామనాద్ కేకన్ అభినందించారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం



ఓదెల, పెద్దపల్లి అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో పోత్కపల్లి పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 2కే రన్ కార్యక్రమాన్ని ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని చేశారు. రాష్ట్రీయ ఏక్తా దివాస్ 2025 లో భాగంగా 2కె రన్ ప్రోగ్రామ్ ను చేపట్టారు. ఓదెల గ్రామంలోని జగదాంబ సెంటర్ నుండి ఓర్ర గడ్డ వరకు రన్నింగ్ పోటీలను నిర్వహించారు.మండలంలోని పలు గ్రామాల యువకులు, ప్రైవేట్ వైద్యులు, స్వచ్ఛంద కార్యక్రమాల వారు దాదాపు 200 మంది పాల్గొన్నారు. వారందరికీ పోత్కాపల్లి పోలీసులు ముద్రించిన 2కే రన్ టీ షర్టులను పంపిణీ చేశారు. అనంతరం డీజే సాంగ్ తో యువతను ఉర్రీతలు ఊహించిన ఎస్సై ఈ సందర్భంగా సీఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా సన్మార్గంలో ముందుకు సాగాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాలు యువత ముందుండి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. చెడు వ్యసనాలకు అలవాటు పడితే జీవితంతో పాటు, కుటుంబం మొత్తం అంధకారంలోకి వెళ్ళిపోతుందని వివరించారు.

సమాజ హితానికి పోలీసులతో యువకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం 2కె రన్ పోటీలో విజేతలకు ట్రోఫీలను అందజేసి అభినందించారు. పోలీసులు మంచి వ్యక్తుల తో ప్రేమగా ఉంటామని, చెడువారితో కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపీటీసీ బోడగుంట చిన్నస్వామి, అల్లం సతీష్, గుగులోతు నిమ్మ నాయక్, ప్రైవేటు వైద్యులు కనికి రెడ్డి సతీష్, మెరుగు భీష్మాచారి, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఎండి సర్వర్, పోత్కపల్లి పోలీసు సిబ్బంది తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ డే వరకు పనులు పూర్తి చేయాలి న్యాయమూర్తి దుర్గం గణేష్



ఓదెల పెద్దపల్లి అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)

ఓదెల కసూరిబా పాఠశాలలో విద్యార్థినిలు నిద్రించే అదనపు గదుల నిర్మాణంలో సంబంధించిన గుత్తేదారు అలసత్వం వహిస్తున్నారని తెలవడంతో శుక్రవారం కస్తూర్బా పాఠశాలను సందర్శించిన. సుల్తానాబాద్ ఓదెల సీనియర్ సివిల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ జడ్జి దుర్గం గణేష్ ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి పాఠశాలపై విద్యార్థినులకు నిద్రించే నూతన గదిని పరిశీలించారు అదేవిధంగా భోజన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు ప్రతిరోజు పెట్టే మెనూ పెడుతూ ఉన్నారా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థినిలతో మాట్లాడుతూ పాఠశాలలు మౌలిక వసతులు ఎలా ఉన్నాయి అని అడిగినప్పుడు విద్యార్థినిలు నిద్రించడానికి సరైనటువంటి ది లేక ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడిందని పైన విద్యార్థినిలు నిద్రించే అదనపు గదులు నిర్మాణం ఎలాంటి పురోగతి లేదని రాత్రి. వేళలో అయితే క్లాస్ రూమ్ లో టేబుల్స్ మొత్తం బయటపెట్టి నిద్రిస్తున్నామని దీనిపై ఎన్నిసార్లు గుత్తేదారికి మరియు అధికారులకు చెప్పిన ఎలాంటి పురోగతి కనబడలేదని విద్యార్థినులు ఆవ పోయారు అదే కాకుండా దానిపై నుండి నీరు కిందికి వస్తున్నాయని క్లాస్ రూములలో చదువుకోవడానికి ఇబ్బందిగా ఉందని పడుకోవడానికి కూడా కష్టంగా ఉంటుందని తెలపడంతో వెంటనే గుత్తేదారి పై అసహనం వ్యక్తం చేశారు అదేవిధంగా దీనికి సంబంధించిన ఇంజనీర్లు చేరవాణితో మాట్లాడుతూ నిద్రించే గదులను త్వరగతిన పూర్తి చేయాలని అదేవిధంగా విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేయాలని వచ్చే చిల్డ్రన్స్ డే వరకు పూర్తి చేయకపోతే గుత్తేదారిపై మరియు సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు న్యాయమూర్తి వెంట స్థానిక ఎస్సై దీకొండ రమేష్ కస్తూర్బా పాఠశాల ఎస్ఓ జ్యోతి మరియు ఉపాధ్యాయులు ఉన్నారు

## భారీ వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి



ఓదెల పెద్దపల్లి అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)

ఓదెల మండలం లోని వివిధ గ్రామల్లో నేలకొరిగిన పంటలను మరియు మార్కెట్ యార్డ్ లలోని తడిసి ధన్యాన్ని పరిశీలించినా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి ,బీజేపీ,రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి అకాల వర్షానికి రైతుల కుశాపంగా మారిందని వెంటనే ప్రభుత్వం కొనుగోలు వేగవంతం చేయాలని తడిసిన రంగు మారిన ధాన్యాన్ని ఎలాంటి కోత విధించకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం పలువురు మాట్లాడుతూ పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షంతోపంట నష్టపోయిన రైతుల ను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎకరానికి వచ్చే పంట దిగుబడి మొత్తానికి కనీస మద్దతు ధర రైతుకు చెల్లించాలని డిమాండ్. చేసారు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు చేయకపోవడం వలన పంట నష్టం జరిగినప్పుడు రైతులకు భీమా అందడం లేదు, ఇప్పటికైనా రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సొదరి మహేందర్, మరియు కాసగోని నిర్మలా గౌడ్. ఓదెల మండల్ మాజీ ఎంపీపీ కూనరపు రేణుకదేవి దాత రాకేష్ రాంనేని రాజేంద్ర ప్రసాద్ పృథ్వీ రాజు చర్ల పల్లి రాజు సత్యం బిక్షపతి రమేష్, రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి , నూతి విరాట్,, లింగాల గోపాల్ రెడ్డి,అనిల్ రావు,కరెంగుల నవీన్,రామకృష్ణ, చర్లపల్లి రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు జరిగిన నష్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి

- పంటల నష్టంపై సర్వేచేపట్టి నివేదిక అందించండి
- పంటనష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా
- అధికారులు యుద్ధప్రాతిపదికన నష్టనివారణ చర్యలు చేపట్టాలి
  కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

●దెబ్బతిన్న పంటలను అధికారులతో కలిసి క్షేతస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ సుజాతనగర్/ అక్టోబర్ 31/ అక్షరం న్యూస్:

మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, వరదలతో వేలాది ఎకరాల పంటలు దెబ్బతిని రైతులు నష్టాలఊబిలో కూరుకుపోయారని, పంటలు నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండల పరిధిలోని పలుగ్రామాల్లో శుక్రవారం అయన పర్యటించి క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని రైతులను అడిగి గెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంటల నష్టంపై యుద్ధప్రాతిపదికన సర్వే చేపట్టి పూర్తి చేయాలనీ, నష్టనివేదికను ప్రభుత్వానికి అందించాలని ఆదేశించారు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారంకోసం వత్తిడి తెస్తానని తెలిపారు. అప్పులుచేసి సాగుచేసిన రైతులకు తగిన ప్రతిఫలం దక్కకుండా ఆర్థికంగా దెబ్బతిన్నారని, జరిగిన నష్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, విద్యుత్ పునరుద్ధరణపనులు తక్షణమే పూర్తి చేయాలని, ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన పేదలకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో భారతి, వ్యవసాయశాఖ అధికారిని నర్మదా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, మండె హన్మంతరావు, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2 కె రన్ నిర్వహణ

మద్నూర్ / అక్టోబర్ 31(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

సర్దార్ వల్లభాయ్ 150వ జయంతి సందర్భంగా స్థానిక ఎస్. ఐ. కొండా విజయ్ డిప్యుటీ తహసీల్దార్ శివ రామ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సందీప్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ వారు 2కె రన్ నిర్వహించడం జరిగింది. 2 కె రన్ కార్యక్రమం భాగంగా గ్రామ యువత, పెద్ద వారు మేము కూడా సైతం అనే ఆలోచనతో వారు కూడా 2కె రన్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఎస్. ఐ. కొండా విజయ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ జయంతి సందర్భంగా 2 కిలో మీటర్లు రన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ యొక్క జీవిత చరిత్ర, అయన యొక్క చేసినటువంటి సేవాలను కొనియాడటం జరిగింది. ప్రతి ఒక్కరు ప్రతి రోజు కొంత సమయం తీసి వ్యాయామం చేసి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ప్రతి రోజు వ్యాయామం, యోగ చేయడం వలన రోగాలు రాకుండా మన శరీరం మనల్ని కాపాడుతుందని తెలిపారు. టుకే రన్ కార్యక్రమం లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో గడ్డం లక్ష్మణ్, కృష్ణ పటేల్ రౌత్వార్, తమ్మేవార్ అజయ్, బషు, ఖయ్యుమ్, విట్టల్, అగ్నిమాపాక సిబ్బంది నర్సింలు (జంధార్) , తదితరులు యువకులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/ ( అక్షరం న్యూస్) అక్టోబర్ 31:

ప్రభుత్వ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అన్నారు, శుక్రవారం

మండలంలోని బానాజీ పేట లోసంఘం కార్యాలయంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కుర్ర రాజు, నామాల యాదగిరి అధ్యక్షతన జరిగిన. కార్యక్రమంలో పాల్గొని కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా 3 వ మహాసభ కరపత్రంను ఆవిష్కరించారు అనంతరం బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15% రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదు సొసైటీ టి ఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలి.

,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని . ప్రమాదానికి గురైన గీత కార్మికులకు జిల్లాలో సుమారు 2. కోట్లు పెండింగులో ఉన్న ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని

వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి. కాటమయ్య సేఫ్టీ మోకులు వృత్తి చేసేవారందరికి ఇవ్వాలి. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలి. మెడికల్ బోర్డు విదానం తొలగించాలి. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ కు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4వేలు ఇవ్వాలి. కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగ పడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్ ని సమర్దవంతంగా నిర్వహించాలి. ప్రతి సొసైటికి చెట్ల పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలి. లేదా కొనివ్వాలి. టిడిపి ప్రభుత్వం హయాంలో జిల్లాలో ఇచ్చిన 48 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించాలి. తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలి నీరా,తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు జనగామ జిల్లా కేంద్రంలో నెలకొల్పాలి. గౌడ యువతీ యువకులకు ఉపాది కల్పించాలి.

తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టం తీసుకరావాలి. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలి అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విదంగా గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గైని శ్రీనివాస్, టి సి ఎస్ అధ్యక్షులు పగిడిపల్లి రాజు, మాచర్ల యాదగిరి, బిక్షపతి, పగిడిపల్లి కృష్ణ సమ్మయ్య ,బీసు సోమయ్య మల్కాపురం రాజు,మాచర్ల వేణు,శ్రీను, అశోక్, గైని రామచందర్,శ్రీధర్,

తదితరులు పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందిన ఎన్ టి పి సి ఉద్యోగికి సత్కారం




జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి రామగుండంలో విజిలెన్స్ విభాగంలో పనిచేసే గౌరీ అనే ఉద్యోగి పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం ఉదయం ఎకో పార్క్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత దంపతులు జిఎంలు గుర్తింపు యూనియన్ నాయకులు భాస్కర్ రెడ్డి మహేష్ హాజరయ్యారు. ఎన్టిపిసి లో గౌరీ చేసిన సేవలను ఈ డి కొనియాడారు. ఎన్ టి పి సి లో ఉద్యోగం చేయడం ఎన్నటికీ మర్చిపోలేనిదని, దేశానికి వెలుగులు అందించే సంస్థలు ఉద్యోగిగా పని చేయడం గర్వకారణంగా ఉందని గౌరీ అన్నారు.

## పదవీ విరమణ పొందిన ఎన్ టి పి సి మహిళ ఉద్యోగికి సత్కారం



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి రామగుండంలో విజిలెన్స్ విభాగంలో పనిచేసే సీఎం గౌరీ అనే ఉద్యోగి పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం ఉదయం ఎకో పార్క్ లో మొక్కలు నాటారు. అనంతరం ఏడీఎం బిల్డింగ్ లో జరిగిన కార్యక్రమంలో ఆమెను శాలువాలతో సత్కరించారు. 2017లో ఔరియా నుంచి బదిలీపై రామగుండం వచ్చి ఇక్కడే పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత దంపతులు జిఎంలు గుర్తింపు యూనియన్ నాయకులు భాస్కర్ రెడ్డి సాగర్ రాజు పోగుల స్వామి ఆర్ బాలయ్య శ్రీనివాస్ గౌడ్ మహేష్ హాజరయ్యారు. ఎన్టిపిసి లో గౌరీ చేసిన సేవలను ఈ డి కొనియాడారు. ఎన్ టి పి సి లో ఉద్యోగం చేయడం ఎన్నటికీ మర్చిపోలేనిదని, దేశానికి వెలుగులు అందించే సంస్థలు ఉద్యోగిగా పని చేయడం గర్వకారణంగా ఉందని గౌరీ అన్నారు.

## మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 50,000/- వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

**-తెలంగాణ రైతు సంఘం డిమాండ్.**



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 31/అక్షరం న్యూస్:

ఇల్లంధకుంట మండల లో వివిధ గ్రామాలలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము తుఫాన్ వలన దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు.మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతులందరికీ 50 వేల రూపాయల నష్టపరిహారాన్ని రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, రైతంగం ఆరుగాల%శీ% కష్టపడి పంటలు చేతికి వచ్చే సమయంలో తుఫానుల వల్ల నష్టపోయిన రైతాంగానికి భరోసాగా ఉండాల్సిన ప్రభుత్వం ఎకరానికి ?10,000/- ఇస్తామనడం సిగ్గుచేటు అని అన్నారు. ములిగేనకపై తాటి పండు పడే విధంగా ప్రభుత్వం విధానం ఉందనిన్నారు. ఇల్లంధకుంట మండలంలో అన్ని గ్రామాల్లో వరి, పత్తి, పంటలు చేతికొచ్చే దశలో సుమారు 2500 ఎకరాలలో పూర్తిగా దెబ్బతిన్న సందర్భంగా ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 50,000/- వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతంగాని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఇల్లంధకుంట మండల కార్యదర్శి తిప్పరపోయిన శ్రీకాంత్, రైతులు చింతల కౌశిక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలి-

**డిటిఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి,**

కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 31/అక్షరం న్యూస్: ఇల్లందకుంట మండలం సిరిసేడు ప్రాథమిక పాఠశాలలో ఎస్.జీ.టీగా పని చేస్తున్న కట్కూరి సమ్మిరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సమావేశానికి విచ్చేసిన డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ. ఉద్యోగులకు రావల్సిన జీపీఎఫ్, జీఎల్ఐసి , మెడికల్ రీయింబర్స్మెంట్, ఎర్న్డ్ లీవ్స్‌కు సంబంధించిన అనేక బిల్లులు ఉన్నాయని ఈ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు వయసు రీత్యా అనేక ఆరోగ్య సమస్యలు , కుటుంబ సమస్యలు , ఆర్థిక సమస్యలు ఉంటాయని ఇలాంటి సందర్భంలో ప్రభుత్వం రిటైర్మెంట్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ పెండింగ్ పెడుతోందని ఇది చాలా అమానవీయమని ఇది సరైనది కాదని రిటైర్డ్ అయిన ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కొందరైతే ఆర్థిక బాధలు తట్టుకోలేక మరణించారని ఆ మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. 317, జీవో ద్వారా ఇతర జిల్లాలకే కేవలం డిస్ లోకేటెడ్ అయిన వారికి మాత్రమే తాత్కాలిక డిప్పుటేషన్ అవకాశం ఇస్తున్నారని అలా కాకుండా 317 జీవో ద్వారా విభజన జిల్లాలకు కేటాయించబడిన వారందరికి కూడా డిప్యూటేషన్ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాము నాయక్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏబూషి శ్రీనివాస్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాలతి , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ , అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ రజని , ఆలేటి రమ , డీటీఎఫ్ నాయకులు సంపత్ , వేణు , వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభాకర్ రెడ్డి , మర్రి అవినాష్ , కె.గోపి , డి. సాంబయ్య, పవన్ ప్రసాద్ మండలంలోని ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొని సమ్మిరెడ్డి సేవలు కొనియాడారు. సమ్మిరెడ్డి ఉద్యోగ విరమణ అనంతర జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.

## మొంథా తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి.

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 31/అక్షరం న్యూస్:

హుజురాబాద్ నియోజకవర్గంలో మొంథా తుపానుతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందని తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతంగానికి నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి, లేదంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ తుపాన్ ఊహించలేనిది, రైతులకు జరిగిన నష్టం మాటల్లో చెప్పలేనిదని అన్నారు.

ధాన్యం తడిసిపోవడం, పంటలు నేలరాలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు.ఆరుగాలం శ్రమించి కోతకు సిద్ధమైన పంట నీటిపాలైందని, రైతుల కష్టం వృథా అయిందని పేర్కొన్నారు.రైతుల బాధ వర్ణనాతీతమని, వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు.యూరియా, విత్తనాలు దొరకక, రైతు భరోసా ఆలస్యమై, ఇప్పటికే రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను నిజంగా ప్రేమిస్తే, వెంటనే నష్టపరిహారం రైతుల అకౌంట్లలో జమ చేయాలి అని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.హుజురాబాద్ రైతాంగానికి తాను అండగా ఉంటానని, నష్టపరిహారం కోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

## సిఐటియు జిల్లా 11వ మహాసభలను జయప్రదం చేయండి.

**•సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్**



**•మహాసభల కరపత్రం ఆవిష్కరించిన శంకర్**

కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 31/అక్షరం న్యూస్:

కరీంనగర్ జిల్లా సిఐటియు జిల్లా 11వ మహాసభలు నవంబర్ 9, 10, తేదీలలో నిర్వహిస్తున్నట్లు మహాసభలను కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. అనంతరం కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ 1970 నుండి నేటి వరకు సిఐటియు కార్మిక వర్గాన్ని ఒకే వర్గంగా ఏకం చేస్తూ కార్మికుల హక్కులకై ఐక్య పోరాటాలు నిర్వహిస్తుందని, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉద్రవాద విధానాల కారణంగా కార్మికుల వేతనాలు కొనుగోలు శక్తి పడిపోయిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్నయా ఉదరవాద విధానాల కారణంగా కార్పొరేట్ సంస్థలు పారిశ్రామిక వ్యక్తులు మాత్రమే ప్రయోజనం పొందుతున్నారని చిన్న మధ్యతరగతి వేలాది మంది అసంఘటిత కార్మికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కార్డు తెచ్చిందని, కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేట్ పెట్టుబడిదారులకు చౌకగా అమ్మి వేస్తుందని, కార్మిక చట్టాల రక్షణ కోసం కార్మిక హక్కుల రక్షణ కోసం నిరంతరం గ్రామస్థాయి నుండి అఖిల భారత స్థాయిలో సిఐటి యు పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలో గ్రానైట్ ,రైస్ మిల్ ,సీడ్ జిన్నింగ్గ్, గ్రామపంచాయతీ మున్సిపల్ ,ఆశ ,అంగన్వాడి, హాస్పిటల్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, అనేక హక్కులు సాధించిందని, భవిష్యత్తులో జరగబోయే పోరాటాలకు ప్రభుత్వాలు కార్మికులకు మెరుగైన వేతనాలు చెల్లించేందుకు రానున్న రోజుల్లో ఐక్య ఉద్యమాలు నిర్మించేందుకు ఈ మహాసభలు తోడ్పడతాయని ఈ మహాసభలు జయప్రదానికి అన్ని రంగాల కార్మికులు ప్రజలు తోడ్పాటున అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు జక్కుల రమేష్ యాదవ్, సాగర్ల కుమార్ పటేల్, మధునయ్య, నరేష్, కిరణ్, రజాక్ ,మహేందర్ సది ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీడీ వెబ్‌సైట్‌లో వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి

- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వాణిశ్రీ**
- **అమలులో నిర్లక్ష్యం చూపిన సిబ్బందిపై చర్యలు తప్పవు**
- **సమీక్షా సమావేశంలో హెచ్చరిక**

పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 31 అక్షరం న్యూస్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నేడు సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరంలో నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) కార్యక్రమంపై నర్సింగ్ ఆఫీసర్లు, సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ, ఎన్‌సీడీ వెబ్‌సైట్‌లో వివరాలను సక్రమంగా నమోదు చేయడం ప్రతి సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. ఇప్పటివరకు వివరాలు అప్డేట్ చేయని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే, ఎన్‌సీడీ కార్యక్రమంలోని 13 ఉప-కార్యక్రమాల అమలు పద్ధతులపై సమగ్ర దిశానిర్దేశం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఈ కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించి, ప్రతి స్థాయిలో సమర్థవంతమైన అమలు జరగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్. రాజమౌళి, జిల్లా కోఆర్డినేటర్లు మధుసూదన్, టి. రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు కోసం షేక్ పేట్ డివిజన్లో మసీదుల వద్ద ప్రచారంలో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ మైనారిటీ నాయకులు మొహమ్మద్ అయూబ్



హైదరాబాద్ / అక్టోబర్ 31 / అక్షరం న్యూస్ –:
తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా నేడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని షేక్ పేట్ డివిజన్లో శుక్రవారం సందర్భంగా డివిజన్లోని మసీదుల వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచార కార్యక్రమము చేపట్టడం జరిగినది. దీనిలో భాగంగా ముస్లింలందరినీ కాంగ్రెస్ పార్టీకి ఓటేయమని తద్వారా మీ డివిజన్ తో పాటు షేక్ పేట్ అభివృద్ధికి తోడ్పాటు జరుగుతుందని రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని గ్రహిస్తూ కాంగ్రెస్ పార్టీని బలపరిచే సువర్ణ అవకాశం జూబ్లీహిల్స్ ప్రజలందరికి ఉందని మీయొక్క విలవైన ఓటు నవీన్ యాదవ్ కి తప్పక వేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై విశ్వాసం విధేయత చూపుతారని తెలంగాణా రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ అన్నారు. మరియు ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు మొహమ్మద్ అయూబ్, సయ్యద్ సజ్జాద్. తాహర్ సాది సయ్యద్ అసదుల్లా హుస్సేనీ, మహమ్మద్ అన్సారీ మునాఫ్ మరియు షేక్పేట డివిజన్ నాయకులు వాజ్జాద్ కబీర్ జకీర్. నవీద్. అనస్ మున్నా జఫ్ఫార్ భారీ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 31/అక్షరం న్యూస్:
ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్వాతంత్ర్య పోరాటం మొదలు భారత ప్రధాని వరకు దేశానికి ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకురాలు అని అన్నారు.ఇందిరా గాంధీ ప్రధానిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ ప్రగతికి బాటలు వేశారని అన్నారు.ప్రధానంగా ఈమె హయంలో రాజభరణాల రద్దు, గరీబీ హటావో, 20 సూత్రాల కార్యక్రమం, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచన, 1971 పాకిస్తాన్తో యుద్ధంలో గెలుపు మొదలగు సంఘటనల వల్ల ప్రజాదరణ పొన్నారని అన్నారు.ఇందిరా గాంధీ నవంబర్ 19, 1917 నుంచి అక్టోబర్ 31, 1984 వరకు భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి. ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా మన దేశానికి గొప్ప సేవలు అందించిన ఘనత ఆమెది అని తెలిపారు. ఆమె భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె. జవహర్ లాల్ నెహ్రూకి మొదటి సారి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రికి కార్యదర్శిగా జీతం లేకుండా పనిచేసింది. 1964 సంవత్సరములో తండ్రి మరణం తరువాత రాజ్యసభకు ఎన్నిక అయింది. లాల్ బహదుర్ శాస్త్రి గ మంత్రి మండలిలో ప్రసారశాఖ మంత్రిగా దేశానికి సేవలు అందించిందని గుర్తు చేశారు.ఇందిరా గాంధీ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు, ఆ మహా నాయకురాలి ఆదర్శంతో నేటి తరం ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గూడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, అన్నం ప్రవీణ్, పెద్ది శివ కుమార్, దేవస్థానం డైరెక్టర్లు గుడిశాల పరమేశ్వర్, గోలి కిరణ్, మూడెత్తుల మల్లేష్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, కిషన్ రెడ్డి, బొమ్మ శ్రీనివాస్, కె రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు మేష రాజయ్య, మేడదా తిరుపతిరెడ్డి మూడేడ్ల రమేష్ గోరుకుంట్ల స్వామి బండి మల్లయ్య మిట్ట మోహన్రావు బైరెడ్డికొండల్ రెడ్డి భోగం సాయిరాం మర్రివీరారెడ్డి గడ్డి శ్రీనివాస్ జిల్లెల్ల సందీప్ రెడ్డి నాయకులు బుర్ర రమేష్ సరిగొమ్ముల సదయ్య గూడెపు ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## మాచాపూర్‌లో ఎంపీడీవోకు ఘనసన్మానం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ అక్టోబర్ 31/ అక్షరం న్యూస్:
ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామంలో శుక్రవారం ఎంపీడీ వో తహేరాబేగంఎంపీఓ ప్రకాష్‌తోకలిసి ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణపనులనుపరిశీలించారుఈ సందర్భంగా మాచాపూర్ గ్రామ కాం గ్రెస్ పార్టీ కార్యకర్తలు నూతనంగా నియమి తులైన ఎంపీడీవో తహేరా బేగంను ఘనం గా సన్మానించారుఈ సందర్భంగా ఎంపీడీ వో తహేరా బేగం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న గృహ నిర్మాణ పనులను సమయానికి పూ ర్తి అయ్యే దిశగా పర్యవేక్షణ కొనసాగిస్తామ ని తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామ కార్య దర్శి కృష్ణమూర్తి ఎల్లారెడ్డి మండల మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండియాసిన్ గ్రామ అధ్యక్షు డు నోముల ప్రవీణ్ యూత్ ఉపాధ్యక్షులు బైరం రాజు మాజీ సర్పంచ్ కెనారా గౌడ్ సీనియర్ కార్యకర్తలు నీలపాండు షకీల్ తది తరులు పాల్గొన్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా మురళీ నాయక్





మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 31/అక్షరం న్యూస్ :–
మొంథ తుఫాన్ ప్రభావంతో కేసముద్రం మండలం వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల తీవ్రతతో పలు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేసముద్రం మండల కేంద్రం నుండి గూడూరు మండలం వైపుకు వెళ్లే ప్రధాన రహదారిపై వర్షపు నీరు పొంగి రహదారిపైకి ప్రవహించడం వల్ల వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ఈ పరిస్థితి గురించి సమాచారం అందుకున్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు.అక్కడి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రజల భద్రత దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారిపై నీరు తగ్గే వరకు ఆ మార్గంలో ప్రయాణం చేయకూడదని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రజల ప్రాణభద్రత మనకు అత్యంత ముఖ్యమైనది. అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల భద్రత కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలి.ఎక్కడైనా నీరు ఎక్కువగా నిలిచిపోతే వెంటనే బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేయాలి. ఎవరూ అవసరం లేకుండా బయటకు రావద్దు.వర్షాలు కొనసాగుతున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. అలాగే భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ శాఖ, పంచాయతీ, రోడ్డు,భవనాల శాఖలు సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వర్షపు నీరు ధాన్య కొనుగోలు కేంద్రాల్లోకి చేరకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు ఉంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందిస్తారు. ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంది అని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ తెలిపారు. తన పర్యటనలో ఎమ్మెల్యే తో పాటు కేసముద్రం మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలు ఎమ్మెల్యే తక్షణ స్పందనకు కృతజ్ఞతలు తెలుపుతూ, వర్షాల మధ్యలో స్వయంగా గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించడం పట్ల అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఆర్టీవో నెంబర్ రావుల మురళీ,మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, గ్రామ నాయకులు, డైరెక్టర్లు,మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

- కెరిర్ కన్సల్ట్ సీఈఓ మెనేని రోహిత్ రావు ను కోరిన సబ్బాని వెంకట్



కరీంనగర్/ జమ్మికుంట/ అక్టోబర్ 31/ అక్షరం న్యూస్:
హుజురాబాద్ నియోజకవర్గం లోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఎం సత్యనారాయణ రావు మనుమడు పిసిసి స్పోక్స్ పర్సన్ మేనేజ్ రోహిత్ ను సామాజిక వేత్త జెన్ ఫ్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్ సబ్బాని వెంకట్ కోరారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని కంపెనీని మేనేని రోహిత్ రావు ఆహ్వానం మేరకు వెంకట్ సందర్శించారు. అనంతరం హుజురాబాద్ నియోజకవర్గం లో నిరుద్యోగులకు మీ యొక్క కంపెనీలో అవకాశాలు కల్పించాలని అన్నారు. కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు అనేక అంశాల పైన సుదీర్ఘంగా రోహిత్ రావు తో చర్చలు జరిపారు.

## చొప్పదండి జడ్పీఎచ్ బాలుర పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 15 లక్షలు మంజూరు

- అలాగే నూతన వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి 3 లక్షల రూపాయల నిధులు
- మంజూరు చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 31 (అక్షరం న్యూస్ )
చొప్పదండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 15 లక్షల రూపాయల నిధులు,నూతన వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి 3 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి శుక్రవారం రోజున స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది, అధికారులతో కలిసి చొప్పదండి శాసన సభ్యులు డా. మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు.
అనంతరం పాఠశాల యాజమాన్యం, వాకర్స్ టీం సభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి చొప్పదండి ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శాలువా కప్పి సత్కరించారు.
ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- అడిషనల్ డిఆర్ డిఓపిడి: విజయలక్ష్మి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ అక్టోబర్ 31/ అక్షరంన్యూస్:
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మండలసమాఖ్యభవనంలోశుక్రవారం మం డల మహిళా సమాఖ్య ప్రత్యేక సమావేశం కామారెడ్డి జిల్లా సిఆర్ పిశోభారాణి ఆధ్వ ర్యంలో నిర్వహించారు గ్రామ సంఘం చిన్న సంఘంమండల పుస్తకాల నిర్వహణ ఆర్థిక అంశాలపై ఆదాయఅభివృద్ధివ్యాపారాలపై మహిళలకుశిక్షణ తరగతులు నిర్వహించా రుఈకార్యక్రమానికిహైదరాబాద్ సర్ఫ్ విభా గంనుండి ముఖ్యఅతిథిగా హాజరైన భార తి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ఉంద నిఒక యూనిట్ గా పనిచేస్తూ సంఘాలను బలోపేతం చేయాలని మహిళల అభివృద్ధి కి కృషి చేయాలనిఅన్నారు.ఈ కార్యక్రమం లో కామారెడ్డి అడిషనల్ డిఆర్డిఓ విజయ లక్ష్మి మండల సమాఖ్య అధ్యక్షురాలు పా వని ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ సిసిలు ఆంజనేయులు రమేష్ గౌడ్ అకౌంటెంట్ మ హేష్ వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు స భ్యులు తదితరులు పాల్గొన్నారు

## చొప్పదండి లో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం



–చొప్పదండి, కరీంనగర్,/అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)
ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఐక్యతా దినోత్సవంను ఎస్సై నరేష్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల,కస్తూర్బా స్కూల్ విద్యార్థులతో జరుపుకున్నారు, ఈ సందర్భంలో ఎస్సై నరేష్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబరు 31న జరుపుకోవాలని భారత ప్రభుత్వం గుర్తించి 2014 వ సంవత్సరము అక్టోబర్ 24 వ తేదీన న ప్రకటించిందని,ఆధునిక భారతదేశన్ని నిర్మించిన మహా నాయకులలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒకరని, దేశ చరిత్రలోనే అత్యంత సంక్లిష్ట సమయంలో, విభజన పరిస్థితులలో ఆయన కృషి మరువలేనిదని,దేశ సమైక్యత కోసం దృఢంగా నిలబడిన తీరు సాటిలేనిది అని, బ్రిటిష్ పాలకుల కుయుక్తులతో ముక్కలు కాకుండా ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకం చేసారని. సమైక్య భారత నిర్మాతగా ప్రధాన శిల్పిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని విద్యార్థులతో పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శరత్ చంద్ర ప్రకాష్,వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీధర్. కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపాల్ వై. భార్గవి,విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అజహరుద్దీన్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే: మదన్ మోహన్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ అక్టోబర్ 31/అక్షరంన్యూస్:

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా మొహమ్మద్ అజారు ద్దీన్ శుక్రవారం హైదరాబాదులోని రాజ్ భ వన్ లో నూతన మంత్రిగా ప్రమాణ స్వీకా రం చేశారు ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి ని యోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రా వు హాజరయ్యారు అనంతరం ఆయనను కలిసి హృదయపూర్వక అభినందనలు తె లిపారుఈ సందర్భంగా మాట్లాడుతూ అజ రుద్దీన్ క్రికెటర్ గా తన ఉత్తమప్రతిభతో దే శ విదేశాలలో గొప్ప గుర్తింపుపొందారని గు ర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ లో ఆయన విశేష మైన సేవలను అందించారన్నారు ఆయన కు క్రీడల్లోనే కాక ప్రజా సేవలోనూ విశేషమై న అనుభవం ఉందని ఆయన ప్రతిభను కొ నియాడారుఆయననుమంత్రిగా నియమిం చడంతో రాష్ట్రానికి మేలు చేసే సేవలు అం దించి యువతకు స్ఫూర్తిగా నిలుస్తారని ఆ కాంక్షించారు

## జమ్మికుంట రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫారంపై గుర్తుతెలియని మహిళ మృతి.

కరీంనగర్/ జమ్మికుంట/ అక్టోబర్ 31/అక్షరం న్యూస్:



జమ్మికుంట రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం పైన శుక్రవారం రోజున సుమారు 50 సంవత్సరాల వయసుగల మహిళల మృతి చెందినట్లు రామగుండం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి తిరుపతి తెలిపారు. మృతురాలు బ్రౌన్ కలర్ నైటీ ధరించిందని, ఆమె వద్ద ఎలాంటి గుర్తింపు కార్డు గాని వస్తువులు గాని లేవని, అనారోగ్య సమస్యతో మృతి చెంది ఉంటుందని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు. మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి మార్చు రీలో భద్రపరిచినట్లు తెలిపారు. మృతురాలి వివరాలు తెలిస్తే ఫోన్ నెంబర్ 9949304574,8712658604 లకి సమాచారం అందివ్వాలని కోరారు.

## అకారణంగా దాడికి పాల్పడ్డ వ్యక్తిపై కేసు నమోదు

కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 31/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండల కేంద్రంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన పుల్యాల సుమన్ పై అదే గ్రామానికి చెందిన రాచపల్లి అంబేద్కర్ అనే వ్యక్తి మద్యం మత్తులో చెరువు కట్ట వైపు వెళ్లి వస్తుండగా ఏలాంటి కారణం లేకుండా ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టుకుంటూ చంపుతానని బెరుస్తూ, దాడికి పాల్పడినట్లు పుల్యాల సుమన్, చిట్యాల మనమ్మ ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## జమాల్ షరీఫ్ కు జూబ్లీహిల్స్ అబ్జర్వర్ ప్రచార బాధ్యతలు



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 31:

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ, రాష్ట్ర వైస్ చైర్మన్ మహమ్మద్ జమాల్ షరీఫ్( న్యాయవాది) ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేత, జనగామ కు చెందిన మహమ్మద్ జమాల్ షరీఫ్ (న్యాయవాది)ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా పరిశీలకునీగా నియమిస్తూ బోరబండ డివిజన్ లో ప్రచార బాధ్యతలను అప్పగిస్తూ టిపిసిసి మైనార్టీ ఇన్చార్జ్ హెచ్ఎం షకీల్ నవాజ్ నియమించారు, సందర్భంగా మొహమ్మద్ జమాల్ షరీఫ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించబోతున్నారని చెప్పారు బీసీ బిడ్డను అవకాశం ఇవ్వాలని మైనార్టీలు ఇప్పటికే నిర్ణయించారు అని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి తన వంతు నేను కృషి చేస్తానని పేర్కొన్నారు, బిఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలకు ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు.

# ప్రభుత్వ గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

- గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి.
- మల్కాజ్ గిరి ఎంపీ బిజెపి నాయకులు ఈటల రాజేందర్
- వంగర గురుకుల పాఠశాలలో ఆత్మహత్య మృతి చెందిన శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించిన ఈటల రాజేందర్




కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 31/అక్షరం న్యూస్:

హుజురాబాద్ మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన శ్రీ హర్షిత ఇటీవల కాలంలో వంగర గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతూ ఆత్మహత్య చేసుకొని చెందింది. శ్రీ వర్షిత కుటుంబాన్ని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పమర్శించి, శ్రీ హర్షిత చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేద విద్యార్థులు ఎవరు విద్యకు దూరం కాకూడదని ఉద్దేశంతో రాష్ట్రంలో గురుకుల సంఖ్యను పెంచి ఉన్నతమైన విద్యను అందించాలనే లక్ష్యంతో గురుకులాలను ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయని, కానీ గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక రెగ్యులర్ ఉపాధ్యాయులు లేక టైం కు పిల్లలకు అందవలసిన వస్తువులు గాని డేట్స్ సరైన టైమ్ కు అందకపోవడం వలన గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు వారి మానసిక ఉల్లాసానికి ఏలాంటి ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు వైద్య అధికారులతో పరీక్షలు నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రతి గురుకుల పాఠశాలలో సైకాలజిస్ట్ ఉండి విద్యార్థుల మానసిక పరిస్థితిపై ఎప్పటికప్పుడు విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందన్నారు. వందల కోట్లు పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తున్నమని గొప్పలు చెప్పే ప్రభుత్వాలు రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించడంలో విఫలమైందన్నారు. గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులు చనిపోయిన సమయంలో ఎంక్వైరీ కమిటీ వేసి ఆ కుటుంబానికి న్యాయం చేస్తామని ప్రభుత్వం చేతులు దులుపుకుంటుంది తప్ప విద్యార్థుల భవిష్యత్తు కోసం బాధ్యత తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గురుకుల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వసతులు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## చంద్రశేఖర్ కుటుంబానికి వాటర్ ప్లాంట్ యూనియన్ అండ

- కష్టకాలంలో సహ ఉద్యోగి కుటుంబానికి అండగా నిలబడి ఐక్యతను చాటుకున్న వాటర్ ప్లాంట్ యూనియన్ సభ్యులు.



కరీంనగర్/ జమ్మికుంట/అక్టోబర్ 31/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణానికి చెందిన సాహితీ వాటర్ ప్లాంట్ చంద్రశేఖర్ కుటుంబానికి జమ్మికుంట టౌన్ వాటర్ ప్లాంట్ యూనియన్ సభ్యులు అండగా నిలిచారు.

యూనియన్ సభ్యులు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా, మానవతా దృక్పథంతో యూనియన్ తరపున ? 11,500/- (పదకొండు వేల ఐదు వందల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శ్రీపతి నరేష్, యూనియన్ సభ్యులు నరేష్, సంతోష్, శ్రీను, ప్రసాద్, చందు, సంపత్, సంతోష్, రాజు,రాజేంద్రప్రసాద్,రాజేశ్వర్,శ్రీకాంత్,శ్రీనాథ్,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెంత తుఫాన్ వల్ల నష్టపోయినటువంటి రైతాంగానికి నష్టపరిహారాన్ని చెల్లించాలి



మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 31/అక్షరం న్యూస్ :

–మెంతా తుఫాన్ వల్ల నష్టపోయినటువంటి రైతంగానికి శాస్త్రీయంగా సర్వే నిర్వహించి సరైన పద్ధతిలో నష్టపరిహారాన్ని చెల్లించాలి సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ్ సారథి డిమాండ్ ఈరోజు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి ఆధ్వర్యంలో సిపిఐ సర్వే బృందం కేసముద్రం మండల కేంద్రం లోని ఘనసరి ఉప్పరపల్లి గ్రామాలలో రైతు పంటలను సందర్శించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పత్తి మిర్చి మొక్కజొన్న పంటలన్నీ నీట మునిగి ఎంత తుఫాన్ వల్ల తీవ్ర నష్టం జరిగిందని చేతికి వచ్చిన పంట నీటిపాలైందని రైతులు తీవ్రమైన ఆవేదనతో ఉన్నారని వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణమే నిధులు విడుదల చేయాలని ఆ నిధులతో రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు వరి పంట పూర్తిగా నష్టపోయారని ఎకరాకు రూపాయలు అందించాలని పత్తికి 25000 ఇతర పంటలను అంచనా వేసి నష్టపరిహారం అందించాలని ప్రాథమికంగా ప్రభుత్వం మైబాద్ జిల్లాలో 26,000 ఎకరాల పంట నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేశారని పత్తి వరి మొక్కజొన్న మిర్చి కూరగాయ రైతులు నష్టపోయారని అన్నారు కావున జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే మండలాల వారీగా సర్వే సర్వే నిర్వహించి ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు విజయ సారథి గారికి ఉప్పరపల్లి గ్రామ రైతులు నాగర బోయిన కోటయ్య జీదుల శ్రీనివాస్ చాగంటి గంగయ్యవారి గోడును బోరున విలపించారు సిపిఐ బృందం నాయకులు చొప్పరి శేఖర్ సామ సారయ్య సింగర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్

- కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నెరవేరుతున్న పేదింటివారి సొంతింటి కల..
- లబ్ధిదారుల కళ్ళల్లో వెల్లివిరుస్తున్న ఆనందం.
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 31/అక్షరం న్యూస్:

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో పేదింటి వారి సొంతింటి కళ నెరవేరుతుందని,ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణ పరిధిలోని 11వ వార్డు మోత్కులగూడెంలో ఎడ్ల సునీత-సంపత్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వని తె(భారాస) పార్టీ ఇళ్ల విషయంలో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, వారు చేయలేని పనిని తాము అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లలోనే నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం కేటాయించిందని,దాంట్లో భాగంగా జమ్మికుంట పట్టణ పరిధిలోని మిగతావి కూడా బేస్మెంట్,స్లాబ్ లెవల్ వరకు పూర్తి అయ్యాయని వాటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఉచిత బస్ సౌకర్యం,సన్న బియ్యం,రేషన్ కార్డులు ప్రజలకు అందజేశామనీ ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు.రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు. సుంకరి రమేష్, ,జమ్మికుంట మాజీ తాజా కౌన్సిలర్లు, పొనగంటి మల్లయ్య, పొనగంటి సారంగం, , జమ్మికుంట పట్టణ,మండల మహిళా అధ్యక్షురాల్లు, పూదరి రేణుక, తోట సప్న, నాయకులు,బ్లాక్ కాంగ్రెస్,బీసీ,ఎస్సీ,మైనారిటీ,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు కుటుంబాన్ని పరామర్శించిన వ్యాల్ల హరీష్ రెడ్డి



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవలే స్వర్గస్తులైన సందర్భంగా హైదరాబాదులోని వారి నివాసమునకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రామగుండం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలిసి పరామర్శించారు . స్వర్గీయ తన్నీరు సత్యనారాయణ రావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించడం జరిగింది. అదేవిధంగా వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని నింపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి జాహిద్ పాషా,తాజా మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణ రెడ్డి,రవి నాయక్ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌగిలి,మడిశెట్టి రవి, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, , రామస్వామి, బోట్ల పోషం, అల్లి గణేష్,నడిపల్లి సాయి, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు అతహరుద్దీన్, ఎరగోళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609